


మన జనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

MJP NEWS TELUGU

సంపుటి : 6 | సంచిక : 211 | పేజీలు : 8 | వెల : రూ.2/- | 14-04-2024 | వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# వివక్షతతో పనిచేస్తున్న పాలకవర్గం

- బజారు బతుకుల్లో జీవిస్తున్న కోట్లాదిమందికి రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు
- రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- కనీసం మానవ అవసరాలను తీర్చుకోలేని పేద ప్రజలు
- సత్వర ఉపశమనం కోసమే పకటనలు చేస్తున్న ప్రభుత్వాలు
- స్పష్టమైన విధాన ప్రకటన అవసరం
- నిర్లక్ష్యంతో వివక్షతతో పనిచేస్తున్న పాలకవర్గాల కళ్లు తెరిపిద్దాం
- సామాజిక రాజకీయ విశ్లేషకులు : వడ్డేపల్లి మల్లేశం





సంపదకు దూరంగా చాకిరి కోసమే, సేవ కోసమే, బానిసత్వం కోసమే బ్రతుకుతున్నారా! అనుకునే దౌర్భాగ్య స్థితిలో ఉన్న కోట్లాది ప్రజానీకం ఈరోజు దేశంలో పాలకులకు మిగతా సమాజానికి అంటరాని వారిగా మారారు అంటే అతిషయొక్తి కాదు. ఓట్ల కోసం, ఉత్పత్తి కోసం, సేవల కోసం మాత్రమే ఈ వర్గాలు తమ శ్రమను వెచ్చిస్తున్నాయి తప్ప ప్రతిఫలం రాజ్యాంగ పలాలను అనుభవించడానికి కాదు అని నిజజీవితంలో తెలిసిపోతున్నది. అందుకే బజారు బతుకుల్లో జీవిస్తు న్నటువంటి కోట్లాదిమందికి ఇప్పటికీ రక్షణ కల్పించలేని కేంద్ర

2..

# ఉగ్రవాదులకు రూల్స్ ఉండవు వారి భాషలోనే బదులివ్వాలి

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 13 :- భారత విదేశాంగ విధానంలో గత పదేళ్లగా గణనీయమైన మార్పు వచ్చిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొడానికి అదే సరైన విధానమని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ వ్యాఖ్యానించారు. తీవ్రవాదులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు.. వారి దాడులకు ప్రతిస్పందన కూడా అలాగే ఉంటుందని ఆయన హెచ్చరించారు. 'భారత్ ఎందుకు ముఖ్యమైంది.. యువతకు అవకాశం, అంతర్జాతీయ భాగస్వామ్యం' అనే అంశంపై పుణేలో జరిగిన కార్యక్రమంలో విదేశాంగ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి



అంశాలపై యువత అడిగిన పలు ప్రశ్నలకు జైశంకర్ సమాధానం ఇచ్చారు ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని యువతి ప్రశ్నించగా పొరుగున

2..

# రాహుల్ ఇచ్చిన స్వీట్ గిఫ్ట్‌కు ఉద్వేగానికి లోనైన సీఎం స్టాలిన్

చెన్నై మన జనప్రగతి ఏప్రిల్ 13:- ప్రస్తుతం దేశంలో సార్వత్రిక ఎన్నికల వేడి నడుస్తోంది. నేతలంతా ప్రచారంలో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలోనే తమిళనాడులో ఇండియా కూటమి తరపున ప్రచారం చేస్తున్నారు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ. కోయంబత్తూరులో కూటమి బహిరంగ సభకు వెళ్లాల్సి ఉండగా.. మార్గమధ్యంలో ఓ స్వీట్ షాపు వద్ద ఆగారు రోహుల్. రోడ్డు డివైడర్ క్రాస్ చేసి ఆ షాపులోకి వెళ్లడంతో.. అక్కడున్న వారందరూ ఆశ్చర్యానికి గురయ్యారు. అక్కడి స్పెషల్ స్వీట్‌ను టేస్ట్ చేసిన

2..



# గేమర్లతో ప్రధాని మోదీ కీలక భేటీ

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 13:- దేశంలో కొత్త తరహా ప్రోత్సాహానికి మోదీ శ్రీకారం చుట్టారు. ఇండియాలోని ప్రముఖ గేమర్లతో కీలక సమావేశం నిర్వహించారు. యువతను దృష్టిలో పెట్టుకుని ఈ వేదకను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. నేటి యుగంలో ప్రతి ఒక్కరి అరచేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది. ఏదో ఒక సందర్భంలో ఇప్పుడున్న టెక్నాలజీని ఉపయోగించుకుని గేమ్స్ అడుతున్న వారు ప్రతి 10 మందిలో 7 గురు ఉంటారు. అంటే గేమింగ్ రంగం



కూడా ఒక పెద్ద పరిశ్రమలా భావించారు ప్రధాని మోదీ. అందుకే వీరికి సరైన ప్రోత్సాహకాలను అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకు కంకణం కట్టుకున్నారు. ఇందులో భాగంగా భారత దేశంలోని ప్రముఖ గేమర్లను ప్రధాని మోదీ పీఎంవో కార్యాలయానికి పిలిపించారు. అక్కడ ప్రత్యేకమైన వీఆర్ గేమింగ్ సెటప్ రూపొందించి దాని గురించి పూర్తి

2..

# కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ స్వీకరణ

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 13:- ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తన అరెస్ట్‌పై అత్యవసరంగా విచారించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అందుకు న్యాయస్థానం అంగీకరించలేదు. త్వరలో ఓ తేదీని చెబుతామని సూచించింది. తాజాగా కేజ్రీవాల్ పిటిషన్ విచారణకు స్వీకరించింది ఈనెల 15న సోమవారం



పిటిషన్ విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. జస్టిస్‌లు సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించనున్నారు. తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ముందుగా కేజ్రీవాల్ హైకోర్టును ఆశ్రయించారు. కానీ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ సందర్భంగా హైకోర్టు.. కేజ్రీవాల్‌పై తీవ్ర వ్యాఖ్యలు

2..

# ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం యుద్ధ నౌకలు తరలింపు

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 13:- 24 గంటల్లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయబోతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికా.. తనమిత్ర దేశమైన ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచింది. ఇప్పటికే సహాయసహకారాలు అందిస్తున్న అమెరికా.. తాజాగా యుద్ధనౌకలను దింపింది. అమెరికా నుంచి అదనపు సైనిక దళాలను రంగంలోకి దించింది. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు బైడెన్ ఫోన్ చేసి అప్రమత్తం చేశారు. ఇజ్రాయెల్ కూడా అందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై



ఇజ్రాయెల్ ఇటీవల వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన సీనియర్ ఆఫీసర్‌తో పాటు పలువురు మృత్యువాత పడ్డారు. అప్పటినుంచి ఇరాన్ పగతో రగిలిపోతుంది. ఏ క్షణంలోనైనా ఇరాన్ దాడులకు తెగబడొచ్చని సమాచారం. ఆదివారం

2..

# ఎయిరిండియా కీలక నిర్ణయం పశ్చిమాసియాకు సర్వీస్‌లు నిలిపివేత

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 13:- పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఎయిరిండియా కీలక నిర్ణయం తీసుకుంది ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ వాతావరణ నెలకొన్న నేపథ్యంలో ఎయిరిండియా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టింది ఇరాన్ గగనతలం మీదుగా రాకపోకలను నిలిపివేసినట్లు తెలుస్తోంది ఆదివారం లో పు డ్రోన్లు, క్షిపణులతో ఇజ్రాయెల్ పై ఇరాన్ విరుచుకుపడుతుందన్న అంచనాల నేపథ్యంలో పశ్చిమాసియాలో భయాందోళనలు నెలకొన్నాయి ఈ నేపథ్యంలో దేశీయ విమానయాన సంస్థ ఎయిరిండియా




2..

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
14 -04-2024

# వివక్షతతో పనిచేస్తున్న పాలకవర్గం

**రాష్ట్ర ప్రభుత్వాల దయనీయ దుర్నీతిని ఇకనైనా ఎండ కట్టాల్సిన అవసరం చాలా ఉన్నది.**

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 12:- ఒకనాడు అసంఘటిత రంగంలో అధ్వాన్న స్థితిలో ఉన్న రైతులు ఇటీవల కాలంలో కొంత చైతన్యమై సంఘటితమైన సందర్భాలను గమనించవచ్చు. అందులో భాగమే కదా గత రెండేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి నల్ల చట్టాలను ఉపసంహరింప చేసినది. అయితే నేమి గత రెండు మాసాల క్రితం తిరిగి చలో ఢిల్లీ పేరున కొనసాగించిన రైతు సంఘాల ఉద్యమాన్ని ఆయుధాలతో చట్టాలతో బలవంతపు నిర్బంధాలతో అణిచివేసి ప్రధాన డిమాండ్లను పక్క దారి పట్టించిన విషయం అందరికీ తెలిసిందే. కానీ ఈ దేశానికి తిండి పెట్టే రైతన్నలు కేంద్రాన్ని అడిగింది గొంతెమ్మ కోర్కెలు కానే కాదు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతోపాటు, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, రైతుకు భరోసా కల్పించాలని ప్రధాన డిమాండ్లతో ముందుకెళితే కనీసం ఆమోదించకుండా చర్చించకుండా మొక్కుబడిగా చర్చలు జరిపి దాటవేసిన తీరు చూసినప్పుడు రైతు సంఘాలు కూడా బలోపేతం కావలసిన అవసరాన్ని చాటి చెప్పినట్లే. ఇక అదే దారిలో చూసినప్పుడు అసంఘటిత రంగమైనటువంటి ప్రైవేటు ఉద్యోగాలు, చిరు వ్యాపారాలు ,వీధి వ్యాపారులు, దినసరి కూలీలు, బస్టాండ్లలో వీధుల్లో బస్సుల్లో రైల్వే స్టేషన్లలో తినుబండారాలు చిల్లర సామాన్లు తిరిగి అమ్ముకొని బ్రతికే వాళ్ళు, పాత పేపర్ పాత ఐరన్ సామాను కొనే వాళ్లతో సహా అనేక వర్గాలు ఇవ్వాలా అసంఘటిత రంగంలో కొనసాగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ వర్గాల కోసం కేంద్రం కానీ తెలంగాణ రాష్ట్రం కానీ ప్రత్యేకంగా చట్టాలు రూపొందించిన దాఖలాలు ఏమీ కనిపించడం లేదు. అంతో ఇంతో రైతు వర్గాల గురించి చర్చ సమాజంలో ప్రభుత్వ రంగంలో ప్రతిపక్షాలలో కొనసాగుతున్నది దానికి ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ అదే మాదిరిగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి బీద బిక్కి జనానికి రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలకు దారిద్రరేఖ దిగువన ఉన్నటువంటి కోట్లాది ప్రజానీకానికి కూడా భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నదని సమాజంలో చర్చ జరిగితే మంచిది.



బుద్ధి జీవులు మేధావులు, విద్యావంతులు ఒక స్థాయిలో ఆదాయాన్ని సంపాదిస్తూ తృప్తిగా ఉన్న వాళ్లు కూడా ఏనాడు పేద వర్గాల గురించి ఇలాంటి అసంఘటిత రంగ కార్మికుల గురించి అంతగా ఆలోచించకపోవడం శోచనీయం. పైగా ఇలాంటి కుటుంబాలు సర్వత్ర ఒక చర్చ చేస్తున్న విషయం ఏమిటంటే మా కుటుంబాలు అంత "వెల్ సెటిల్డ్" తసేపు ఉద్యోగస్తులు



వ్యాపారులు పారిశ్రామికవేత్తల గురించి జరుగుతున్న చర్చలో కుటుంబాలు హాయిగా ఉన్నాయని, అంతా సంపాదనలో సెటిలైపోయారని, ఎదిగిపోయారని గొప్పగా చెప్పుకోవడమే కానీ సమాజాన్ని ఉద్ధరించడానికి సిద్ధంగా లేకుండా, సామాజిక చింతన ఏమాత్రం లేకుండా, డబ్బు సంపాదించడం కోట్లకు పడగలెత్తడమే సెటిల్మెంటు ఎదుగుదల అనుకుంటే బహుశా అంతకంటే మూర్ఖత్వం లేదేమో ఒక్కసారి సమాజమా! ఆలోచించాలి.

# ఉగ్రవాదులకు రూల్స్ ఉండవు

ఉన్న పాకిస్థాన్ అని టక్కున బదులిచ్చారు.ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి స్పష్టం చేశారు. కశ్మీర్ వీలీనం జరిగిన 1947లో పాకిస్తాన్ దాడి చేసిందని భారత సైన్యం వాటిని ఎదుర్కొందని అన్నారు భారత సైన్యం చర్య తీసుకుంటుండగా మధ్యలోనే నిలిపివేసి ఐక్యరాజ్యసమితికి వెళ్లి ఉగ్రవాదానికి (లష్కర్) బదులుగా గిరిజన ఆక్రమణదారుల పనిని ప్రస్తావించాం.. ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ స్వప్రయోజనాలకు వాడుకుంటోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే అప్పుడు భారత విదేశాంగ విధానం మరోలా ఉండేది అని చెప్పారు.'2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చింది అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరులోనే ముంబయి మారణహోమం తర్వాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ కోరుకున్నారు.. కానీ, ఆ సమయంలో పాక్‌పై దాడి చేయడం కంటే..



చేయకపోవడమే వల్లే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ, 26/11 ముంబయి పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే.. తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం..?' అని జైశంకర్ ప్రశ్నించారు.'సరిహద్దులకు ఆవల ఉన్నాం కదా.. మనల్ని ఎవరూ టచ్ చేయలేరని ముష్కరులు అనుకుంటున్నారు.. అది నిజం కాదని మనం రుజువు చేయాలి. ఉగ్రవాదులు ఎలాంటి రూల్స్ పెట్టుకుని దాడులు చేయరు.. అలాంటప్పుడు వారి చర్యలకు ప్రతిచర్యలు కూడా నియమాలకు లోబడి ఉండాల్సిన అవసరం లేదు' అని కేంద్రమంత్రి ఉద్ఘాటించారు.

# రాహుల్ ఇచ్చిన స్వీట్ చ్చిన

రాహుల్.. షాపు ఓనర్, అక్కడి వర్కర్స్‌తో కాసేపు ముచ్చటించారు. ఆపై వారితో ఫోటోలు దిగారు. ఈ క్రమంలో రాహుల్ అక్కడ స్పెషల్‌గా లభించే ఒక కిలో మైసూర్‌పాక్ కొనుగోలు చేశారుఅయితే, కొనుగోలు చేసిన స్వీట్స్ ప్యాకెట్ ఎవరి కోసం అని అడగ్గా.. మై బ్రదర్ స్టాలిన్ కోసం అని రాహుల్ చెప్పారు . అనంతరం, కూటమి తలపెట్టిన పబ్లిక్ మీటింగ్ వద్దకు వెళ్లిన రాహుల్.. ఆ మైసూర్‌పాక్ స్వీట్ ?బాక్స్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు అందించారు. ఈ సందర్భంగా తన కోసం స్వయంగా రాహుల్ స్వీట్స్ తేవడంతో స్టాలిన్ ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. ఉద్వేగంతో రాహుల్‌ని హత్తుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాహుల్-స్టాలిన్ మధ్య బాండింగ్ చూసి.. కాంగ్రెస్, డీఎంకే కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాహుల్ గాంధీ కల్మషం లేని మనసు అని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు.



# గేమర్లతో ప్రధాని మోదీ కీలక భేటీ

అవగాహనను అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత హెడ్‌సెట్ ధరించి, చేతిలో జాయ్ స్టిక్స్ పట్టుకుని ప్రముఖ గేమ్‌లు ఆడుతూ కనిపించారు. కొత్త-తరం ఆన్‌లైన్ గేమ్‌లపై సీనియర్ రాజకీయ నాయకుడు ఎంత వేగంగా ఇంత నాలెడ్జ్?ను పొందగలిగారనే దానిపై గేమర్‌లు తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. ఆ తరువాత కాసేపు సృజనాత్మకతను ఉపయోగించి ఈ రంగాన్ని ఎలా అభివృద్ధి చేయగలము అన్నదానిపై చర్చించారు. అలాగే గేమింగ్ వర్సస్ ఆన్లైన్ గేమింగ్ పై కూడా గేమర్లు ప్రధాని మోదీకి వివరించారు.అలాగే దీనిపై దేశంలోని యువత స్పందిస్తూ తమపై ఇంతటి అంకితభావాన్ని ఉంచుకున్న ప్రధానిని చూసి ఆనందం వ్యక్తం చేశారు. సమాజం నేడు డిజిటల్ రూపంలో పరుగెడుతున్న సందర్భంగా ఇలాంటి కొత్త ఆవిష్కరణలు తమకు ఎంతో మేలు చేస్తాయని కొందరు గేమర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియాలో గేమింగ్?కు పెరుగుతున్న ఆదరణ, ప్రాముఖ్యతకు ఇది నిదర్శనమని చెబుతున్నారు కొందరు ట్రైనీ గేమర్స్.



దేశాభివృద్ధికి తోర్పడే ప్రతి ఒక్క అంశాన్ని, రంగాన్ని ప్రధాని మోదీ ప్రోత్సహిస్తున్నారంటున్నారు పలువురు నెటిజన్స్. ఈ రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా మహిళలకు, సృజనాత్మకంగా ఆలోచించే వారికి మంచి ఉపాధి అవకాశాలు కల్పించాలని భావిస్తున్నారు ప్రధాని మోదీ. అలాగే భారతదేశంలో గేమింగ్‌ను కెరీర్‌గా చట్టబద్ధం చేయడంతో పాటు డిజిటల్ స్పేస్‌లో ఉన్న అవరోధాలను అధిగమించడం గురించి చర్చించారు. గతంలో తమ ప్రభుత్వం గేమింగ్ విధానంపై తీసుకొచ్చిన అంశాలను కూడా ప్రస్తావించారు. కేంద్రం ఇలాంటి వాటిని ప్రోత్సహించడం కోసం ముందుంటుందని హామీ ఇచ్చారు ప్రధాని మోదీ. ఇలా క్రియేటివ్ ఆలోచనలు ఉన్న మీతో కలిసి ఆనందంగా గడపడం తనకు మంచి అనుభూతిని ఇచ్చిందన్నారు.

# ఇజ్రాయెల్‌కు అమెరికా సాయం

నాటికి ప్రతీకారం తీర్చుకోవచ్చని అమెరికా ఇంటెలిజెన్స్ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ కూడా ప్రతిదాడికి రెడీ అయింది. ప్రస్తుతం పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఎప్పుడు.. ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు ఈ విషయంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను ఇరాన్ హెచ్చరించింది. నెతన్యాహును గుడ్డిగా నమ్మొద్దని కోరింది. ఒకవేళ జోక్యం చేసుకుంటే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికాకు కూడా ఇరాన్ తీవ్ర వార్నింగ్ ఇచ్చింది. ఇజ్రాయెల్‌పై డ్రోన్‌లు, క్షిపణులు, బాంబు దాడులకు ఇరాన్ సిద్ధపడుతోంది. 2 వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేదింగల సామర్థ్యం గల బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణులను ఇరాన్ ప్రయోగించవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఇంకోవైపు మధ్యధరా సముద్రంలో అమెరికాకు చెందిన యుద్ధ నౌకలు మోహరించాయి. క్షిపణులను ఎదుర్కోగలిగే యుద్ధ యంత్రాలను అమెరికా సిద్ధం చేసింది. ఇక పరిస్థితులను అంచనా వేయడానికి జో బైడెన్.. యూస్ సెంట్రల్ కమాండ్ హెడ్ జనరల్ మైఖేల్ కురిల్లాను ఇజ్రాయెల్‌కు పంపించారు మరోవైపు ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ ఆయా దేశాలు తమ పౌరులను అలర్ట్ చేశాయి. ఇరాన్-ఇజ్రాయెల్ దేశాలకు వెళ్లొద్దని సూచించాయి.



ఫ్రాన్స్, భారత్, రష్యా, పోలాండ్, అమెరికా సహా పలు దేశాలు.. ఇజ్రాయెల్ వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశాయి. తాము సమాచారం తెలియజేసే వరకూ వెళ్లొద్దని పేర్కొన్నాయి. ఇక తమ పౌరులు భారత రాయబార కార్యాలయాలను సంప్రదించాలని భారత విదేశీ వ్యవహారాల శాఖ సూచించింది.

# కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ స్వీకరణ

చేసింది. అరెస్ట్ చేయడానికి తగిన ఆధారాలు ఈడీ దగ్గర ఉన్నాయని తెలిపింది. ముఖ్యమంత్రికి ఒకలా మరొకరికి ఇంకోలా చట్టం ఉండదని చట్టం అందరికీ సమానం అని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలోనే ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు చేసిన వ్యాఖ్యల్ని కూడా సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.మార్చి 21న ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం రెండు సార్లు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతి ఇచ్చింది. ఇక ఏప్రిల్ 1న కోర్టులో హాజరుపరచగా కేజ్రీవాల్‌కు ఏప్రిల్ 15 వరకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను తీహార్ జైలుకు తరలించారు. ఇదిలా ఉంటే ఆయన జైలు నుంచే పరిపాలన కొనసాగిస్తున్నారు. రాజీనామా చేసేలా ఆదేశించాలని పలువురు కోర్టుకెళ్లినా%ా% న్యాయస్థానం పట్టించుకోలేదు. ఇదిలా ఉంటే ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధించేందుకు బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆప్ మంత్రి అతిషి ఆరోపించారు. మరీ ఏప్రిల్ 15న కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ ఇస్తుందా? లేదంటే వాయిదా వేస్తుందా వేచి చూడాలి.

# ఎయిరిండియా కీలక నిర్ణయం

కీలక నిర్ణయం తీసుకుంది గత కొద్ది నెలలుగా ఇజ్రాయెల్-గాజా మధ్య యుద్ధం జరుగుతోంది ఈ క్రమంలోనే సిరియా రాజధాని డమాస్కస్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి జరిగింది. ఈ ఘటనలో తమ సీనియర్ కమాండర్లు మృతి చెందినట్లు ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కోర్ వెల్లడించింది. ఇది బెంజమిన్ నెతన్యాహూ సేనల పనేనని, ఈ నేరానికి వారు పశ్చాత్తాపపడేలా చేస్తామని ఇరాన్ నేత అయతుల్లా అలీ ఖొమేనీ హెచ్చరించారు. అప్పటి నుంచి ఆ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి
ఇదిలా ఉంటే ఇజ్రాయెల్-ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారతీయులు అటువైపు ప్రయాణం చేయవద్దని మన పౌరులను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. ప్రస్తుతం ఆ రెండు దేశాల్లో ఉంటున్న వారు స్థానిక భారత రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని సూచించింది మరోవైపు ఇజ్రాయెల్‌ను అమెరికా అప్రమత్తం చేస్తూనే తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఫోన్ చేసి భరోసా ఇచ్చారు ఇరాన్ ఏ క్షణంలోనే దాడులకు పాల్పడొచ్చని అందుకు సిద్ధంగా ఉండాలని అలర్ట్ చేసింది. మరోవైపు జర్మన్ సహా పలు దేశాలు విమాన సర్వీసులను రద్దు చేశాయి.

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
14 -04-2024

# మరో10 రోజుల్లో ముగియనున్న 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 13:- సార్వత్రిక ఎన్నికల్లో తుది అంకానికి వైఎస్ జగన్ రంగం సిద్ధం చేసుకున్నారు. మరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారు.



ఈబస్సు యాత్ర ఏప్రిల్ 24న శ్రీకాకుళం జిల్లాలో ముగియనుంది. బస్సు యాత్ర ముగిసిన వెంటనే శ్రీకాకుళం నుంచి నేరుగా సీఎం జగన్ పులివెందుల వెళ్లనున్నారు. ఏప్రిల్ 25న పులివెందులలో ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం అక్కడ నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి నాంది పలకబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల పరిధిలో 100 బహిరంగ సభల్లో పాల్గొనేలాగా ఏర్పాట్లు చేస్తుంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుతం మేమంతా సిద్ధం బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఏడు జిల్లాల్లో ముగిసిన నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల ప్రచారానికి వెళ్లబోతున్నారు. ఇప్పటివరకు మేమంతా సిద్ధం బస్సుయాత్ర అలాగే సిద్ధం బహిరంగ సభలు జరిగిన పార్లమెంటరీ కేంద్రాలను మినహాయించి మిగిలిన నియోజకవర్గాల్లో రోజుకి నాలుగు నుంచి ఐదు సభలు ఉండేలాగా కార్యాచరణను సిద్ధం చేస్తుంది వైసీపీ. అందుకోసం ప్రత్యేకించి ఇన్చార్జిలను సైతం నియమించబోతోంది. వీటికోసం ప్రత్యేకంగా ఏఏ నియోజకవర్గాల్లో సభలు జరగాలి ఏ నియోజకవర్గాల్లో పర్యటించాలి, ఎప్పుడు పర్యటించాలి, ఎలా పర్యటించాలి అనే దానిపైన రూట్ మ్యాప్ సిద్ధం చేస్తోంది. సభలు, సమావేశాల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్?ను వినియోగించనున్నారు సీఎం జగన్.ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రత్యేకించి ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రత్యేకంగా బహిరంగ సభలు సమావేశాల్లో సీఎం జగన్ పాల్గొనబోతున్నారు. ఇప్పటికే వైసిపి తరఫున అభ్యర్థుల ప్రకటన పూర్తయిన నేపథ్యంలో వారి తరఫున ప్రచారం చేయనున్నారు. ఇప్పటివరకు ప్రాంతాలవారీగా సభలు నిర్వహించిన వైసీపీ.. ఇప్పుడు నేరుగా నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల తరఫున ప్రచారాన్ని నిర్వహించబోతోంది. తద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళటం ఓటర్లను ఆకర్షించడం లక్ష్యంగా వైఎస్ జగన్ రంగంలోకి దిగుతున్నారు. అందుకు తగ్గట్టుగానే యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేస్తుంది వైసిపి. ఎన్నికలకు ముందు నుంచే అభ్యర్థులు ఎంపిక, మార్పులు చేర్పులు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వరుసగా కసరత్తు చేస్తున్న సీఎం జగన్ ప్రస్తుతం




ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచి ప్రజల్లోనే ఉండేలా పర్యటనలు చేస్తున్నారు. ఒకవైపు ఎన్నికలు కోడ్ అమలులో ఉండటం మరోవైపు విపక్షాలు మొత్తం ఏకమై ఎన్నికలు సందర్భంగా విపక్షాల వ్యూహాలను చిత్తు చేసేలాగా కార్యచరణ సిద్ధం చేసుకున్నారు. ఇప్పటివరకు బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ మూడు ఉమ్మడిగా బరిలోకి దిగిన నేపథ్యంలో ఎలాగైనా 2019 నాటి ఫలితాన్ని రిపీట్ చేయాలని భావిస్తున్నారు. అందుకోసం ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేస్తూన్నారు. మరోవైపు ఉమ్మడి వేదికలపై జాతీయ నేతలతో పర్యటనలకు ప్లాన్ చేస్తున్న కూటమి పార్టీల వ్యూహాలను ఢీ కొట్టేలా జగన్ ప్రసంగాలు ఉండాలని ప్లాన్ చేస్తున్నారు.

# దానం నాగేందర్ సత్యహరిశ్చంద్రుడేం కాదు

## కేటీఆర్ సంచలన ఆరోపణలు

హైద్రాబాదు మన జనప్రగతి ఏప్రిల్ 13:- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇటీవల పార్టీ మారిన విషయం తెలిసిందే బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించిన ఆయన ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆ పార్టీ తరఫున సికింద్రాబాద్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు దానం నాగేందర్ స్వప్రయోజనాల కోసం పార్టీ మారారని బీఆర్ఎస్ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు తాజాగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దానంపై సంచలన ఆరోపణలు చేశారు ఓ టీవీ చానెల్ డిబేట్‌లో మాట్లాడిన కేటీఆర్ దానం నాగేందర్ సత్యహరిశ్చంద్రుడేం కాదని అన్నారు. స్వలాభం కోసమే ఆయన పార్టీ మారినట్లు చెప్పారు. పార్టీ మారగానే బంజారాహిల్స్‌లోని తన ఇంటి వెనుక ఖరీదైన ప్రభుత్వ భూమిని కబ్జాపెట్టారని ఆరోపించారు బీఆర్ఎస్ పార్టీలో ఉన్నన్ని రోజులు నాలా కబ్జా చేసేందుకు ప్రయత్నించారని తాము మాత్రం కబ్జా కానియలేదన్నారు.దానం నాగేందర్‌పై భూకబ్జా ఆరోపణలు రూ.20 కోట్ల స్థలం కబ్జా..?తాజాగా వెళ్లి చూస్తే ప్రభుత్వ భూమి అనే బోర్డు మాయం చేసి కబ్జా చేసిన స్థలాన్ని తన ఇంట్లో కలుపుకున్నారని ఆరోపించారు. మొత్తం 700 గజాల స్థలం కబ్జా చేశారని అందుకు సంబంధించిన ఫుటేజ్‌ను





కావాలంటే ఇస్తానని చెప్పారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన నజరానా తీసుకుని దానం నాగేందర్ పార్టీ మారారన్నారు. పార్టీ మారే వారు ఏదో కారణంగా వెతుక్కుంటారని అందుకే తమపై ఏవేవో మాట్లాడుతున్నారని దానం నాగేందర్‌పై కేటీఆర్ ఫైర్ అయ్యారు.కాగా, ఈ భూ ఆక్రమణపై షేక్‌పేట మండల తహసీల్దార్ అనితా రెడ్డిని గతంలోనే వివరణ ఇచ్చారు. ఎమ్మెల్యే నివాసం వెనకాల ప్రహరీ గోడ కట్టడంతో పాటు రేకుల షెడ్డు ఏర్పాటు చేసినట్లు గుర్తించామన్నారు. అయితే ఈ గోడలు తాత్కాలికమేనని, నిర్మాణ సామగ్రి ఉన్నందున వాటి రక్షణ కోసం కట్టినట్లు తెలిసిందన్నారు. పనులు పూర్తయిన తర్వాత గోడలు తొలగిస్తామని ఎమ్మెల్యే దానం సెక్యూరిటీ సిబ్బంది చెప్పడంతో వాటిని తొలగించలేదని వెల్లడించారు.

# గుండెపోటుతో ఏపీజీబి అసిస్టెంట్ మేనేజర్ మృతి

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 13:-
ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రామ్మోహన్ రావు గుండె పోటుతో మరణి నించారు. రామ్మోహన్ రావు పులివెందుల పట్టణములో నివాసం ఉంటూ జిల్లా ప్రధాన కేంద్రంలో ఇన్ స్పెక్షన్ విధులు కొనసాగిస్తున్నారు శుక్రవారం రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో రామ్మోహన్ రావుకు చాతి నొప్పి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వైద్య చికిత్స కోసం వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామ్మోహన్ రావు మరణించారు అంతేకాకుండా రామ్మోహన్ రావు వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో పులివెందుల పాడ కార్యాలయంలో విధులు నిర్వహించేవాడు అప్పట్లో అందరికీ పరిశీలిస్తున్న ఆత్మీయంగా అంటూ తిరిగి డ్యూటీలో చెరి విధులు నిర్వహిస్తున్న సమయంలో ఇలా చనిపోవడం అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు



# అన్నీ సర్దుకున్నాయి భారీ మెజార్టీతో గెలవబోతున్నాం

తిరుపతి మన జనప్రగతి ఏప్రిల్ 13:- అన్నీ సర్దుకున్నాయి తిరుపతిలో భారీ మెజారిటీతో జనసేన పార్టీ అభ్యర్థి గెలవగెలవ బోతుందన్నారు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో కలిసి తిరుపతి వచ్చిన ఆయన అసంతృప్త నేతలతో జరిపిన చర్చల్లో పాల్గొన్నారు శుక్రవారం అర్ధరాత్రి వరకు చర్చలు జరిగాయి అంతా కలిసి కట్టుగా పనిచేసేందుకు నిర్ణయం తీసుకున్నారు అయితే, శనివారం నాగబాబు మాట్లాడుతూ కూటమి నేతలు అందరూ ఏకతాటిపైకి వచ్చారు చిన్న చిన్న మనస్పర్ధలు ఉంటాయి అందుకే పవన్ కల్యాణ్ తిరుపతి వచ్చారని తెలిపారు కూటమి నేతలతో మాట్లాడాం అన్నీ సర్ధుకున్నాయి తిరుపతి లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు గెలవబోతున్నారు అనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు



కాగా, తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరణి శ్రీనివాసులు అభ్యర్థిత్వంపై జనసేన ఇంఛార్జ్ కిరణ్ రాయల్, జనసేన నేతలు, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టీడీపీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విదితమే అభ్యర్థిని మార్చాలంటూ ఆందోళనకు దిగారు బహిరంగంగా పార్టీపై సంచనల వ్యాఖ్యలు చేశారు టీడీపీ, జనసేన అధిష్టానం నుంచి వారిని సముదాయించే ప్రయత్నాలు జరిగాయి దీంతో, కొంత సైలెంట్ అయినా వారిలో అసంతృప్తి మాత్రం అలాగే ఉండిపోయింది అయితే, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పర్యటనతో అంతా ఒక్కతాటిపైకి వచ్చేశారు. శుక్రవారం రోజు తిరుపతి వెళ్లిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. అర్ధరాత్రి వరుకు తిరుపతిలో కూటమీ పార్టీల నేతలతో అంతర్గత సమావేశాలు నిర్వహించారు తిరుపతి నియోజకవర్గం నుంచి వైసీపీని పంపించేయాలని పిలుపునిచ్చిన ఆయన జనసేన, టీడీపీ సమన్వయంతో వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని సూచించారు. ఏ ఒక్క నాయకుడు కార్యకర్త త్యాగాన్నీ, కష్టాన్నీ మరచిపోం వచ్చేది కూటమి ప్రభుత్వమే నాయకులు, కార్యకర్తల బాధ్యతను సమష్టిగా తీసుకుంటాం అనే పార్టీ నేతలకు భరోసా కల్పించారు పవన్ కల్యాణ్. ఇక, ఆరణి శ్రీనివాసులు గెలుపుకోసం అంతా కృషి చేస్తామని ప్రకటించిన సంగతి విదితమే.

# అక్కాచెల్లెళ్లు నోరు మూసుకోండి వైఎస్ ఫ్యామిలీ పరువు తీస్తున్నారు

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 13:- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సమయంలో వైఎస్ ఫ్యామిలీలోనే కొందరు ఆరోపణలు, విమర్శలు చేసుకుంటున్నారు ముఖ్యంగా ఎంపీ అవినాష్‌రెడ్డిని టార్గెట్ చేస్తున్నారు వైఎస్ షర్మిల, వైఎస్ సునీత అయితే, వారిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు ఏపీ సీఎం వైఎస్ జగన్ మేనత విమలమ్మ అక్కాచెల్లెళ్లు నోరు మూసుకోండి వైఎస్ ఫ్యామిలీ పరువును బజారుకు ఈడుస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ కుటుంబంలోని ఆడపడుచులు అన్యాయంగా మాట్లాడుతారా? వైఎస్ కుటుంబ పరువును రోడ్డు మీదకు తీసుకువస్తున్నారు అంటూ విరుచుకుపడ్డ ఆమె.. నేను కూడా ఆ ఇంటి ఆడపడుచుగా ఇప్పుడు మాట్లాడుతున్నాను.. వైఎస్ అవినాష్ రెడ్డి హత్య చేస్తుంటే ఈ ఇద్దరు ఆడపిల్లలు చూసారా ? అని నిలదీశారు. వైఎస్ వివేకాను చంపినవాళ్లు బయట తిరుగుతున్నాకరంర విమలమ్మ మా ఇంట్లో పాపలు ఇలా తయారు అయ్యారని బాధగా ఉందన్నారు. చివరకు వైఎస్ జగన్ ను కూడా దీంట్లోకి తీసుకువస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు షర్మిల, సునీత వ్యక్తిగతంగా కక్ష్య పెట్టుకున్నారు ఇప్పటికీ అయినా ఇద్దరు అక్కాచెల్లెళ్లు నోరు ముసుకోండి అని సూచించారు. మీకు కరుణ , జాలి లేదా? అని మండిపడ్డారు. వైఎస్ కుటుంబ





సభ్యులు ఎవ్వరూ మీకు మద్దతు ఇవ్వరు గుర్తు పెట్టుకోండి అని హెచ్చరించారు. జగన్ శత్రువులు అంతా షర్మిల చుట్టూ చేరారని దుయ్యబట్టారు. ఇక, ఎంపీ అవినాష్ రెడ్డి కడపను అభివృద్ధి చేశారు అవినాష్ రెడ్డి ఒక్క మాట ఇప్పటి వరకు ఆ ఇద్దరినీ అనలేదన్నారు. వాళ్ల కోసం ప్రార్థన చేస్తున్నా ఇద్దరు నాశనం అవుతారు మీకు దైవ భయం పోయిందన్నారు. ఇక, ఆస్తులు ఈడీ నుంచి రిలీజ్ అయిన తర్వాత ఇస్తానని షర్మిలకు వైఎస్ జగన్ చెప్పారని తెలిపారు

# వివేకానంద రెడ్డికి నివాళులర్పించిన షర్మిల సునీత రెడ్డి

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 13:- పులివెందుల పట్టణంలోని వైయస్సార్ ఘాట్ లో ఉన్న వైయస్ వివేకానంద రెడ్డి సమాధి వద్దకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మరియు వివేక కుమార్తె సునీత అల్లుడు రాజశేఖర్ రెడ్డి మరి శివ ప్రకాష్ రెడ్డి తో పాటు పలువురు కుటుంబ సభ్యులు నివాళులర్పించారు కడప జిల్లా పర్యటనలో భాగంగా గత వారం నుంచి వైయస్ షర్మిల సునీత ఇద్దరు కలిసి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేస్తూ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య ఎలా జరిగింది దానికి సంబంధించిన వ్యక్తులు ఎవరు ఇంతవరకు ఎందుకు శిక్ష పడలేదు అంటూ ప్రతి గ్రామ గ్రామానికి వారి వాదన వినిపిస్తూ కాంగ్రెస్ ప్రచారం కొనసాగిస్తున్నారు వైఎస్ షర్మిల రెడ్డి కడప ఎంపీగా పోటీ చేస్తున్న సందర్భంగా వారు ప్రచారం కొనసాగించడం జరుగుతుంది అందులో భాగంగా శుక్రవారం పులివెందుల నియోజకవర్గం లోని మండలాలతో పాటు పులివెందుల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో షర్మిలారెడ్డి మరియు సునీత ఇద్దరూ వివేక హత్యపై ప్రజలకు వివరించారు శనివారం జమ్మలమడుగు ప్రొద్దుటూరు ఆ నియోజకవర్గాల్లో పర్యటించేందుకు సిద్ధమైన సందర్భంలో వారు కుటుంబ సభ్యులతో వచ్చి వివేకానంద రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించి అవినాష్ రెడ్డి పై పోరాడేందుకు మనోధైర్యంతో పాటు ఎంపీ ఎలక్షన్లో విజయం సాధించేందుకు ప్రార్థన చేశామని వారు పేర్కొన్నారు వీరితో పాటు పులివెందుల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
14 -04-2024

# అందుకే మంగళగిరిలో చేనేత మహిళకు టికెట్ ఇచ్చా

## సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

మంగళగిరి మన జనప్రగతి ఏప్రిల్ 13:- రాజకీయంగా మంగళగిరిలో చేనేతలు ఎక్కువ.. అందుకే ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే)తో మాట్లాడిన ఇక్కడ చేనేత మహిళకు టికెట్ ఇచ్చాను అన్నారు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా.. ఏపీ: మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించిన వైఎస్ జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల్లో మన బతుకులు మార్చే నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.. ఓటు వేసేటప్పుడు అప్రమత్తంగా లేకుంటే మళ్లీ మోసపోతామని హెచ్చరించారు.



రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్న చంద్రబాబు విషయం జాగ్రత్తగా ఉండాలన్నారు. సూపర్ సిక్స్, సెవెన్ అంటూ వస్తున్న చంద్రబాబు గతంలో చేసిన అన్యాయాన్ని గుర్తుచేసుకోవాలన్న ఆయన.. బీసీలు ఎక్కువగా ఉన్న మంగళగిరిలో బీసీకి టికెట్ ఇవ్వకుండా చంద్రబాబు ఫ్యామిలే పోటీ చేస్తోందని మండిపడ్డారు.

ఇక, చేనేత రంగాన్ని చంద్రబాబు పట్టించుకోలేదని విమర్శించారు చంద్రబాబు.. కుప్పంలో కూడా బీసీలే ఎక్కువ.. అక్కడ కూడా బీసీలకు టికెట్ ఇవ్వరు.. కానీ, తమ పార్టీ 100 స్థానాల్లో బడుగు, బలహీన వర్గాలకు టికెట్లు ఇచ్చిందని గుర్తుచేశారు.. గత చంద్రబాబు పాలనను మీరు చూశారు. 58 నెలల కాలంలో మీ బిడ్డ పాలనను చూశారు. ప్రతీ పేదవాడి గుండెల్లో నిలిచేలా మీ బిడ్డ అడుగులు వేశాడని తెలిపారు.. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు సూచనలు తీసుకుంటున్నాను. చంద్రబాబుకు ఉన్నంత నెగిటివిటీ అనుభవం నాకు లేదని వ్యాఖ్యానించారు.. మంగళగిరి వైసీపీ అభ్యర్థి గురించి మాట్లాడుతూ.. చంద్రబాబు కొడుకు దగ్గర ఉన్నంత డబ్బు లావణ్య దగ్గర లేదు.. వాళ్లు ఓటుకు రూ.4వేలు కూడా ఇస్తారన్నారు. ఎవరు మంచి చేస్తారో ఆలోచించి ఓటు వేయండి అని పిలుపునిచ్చారు.54 వేల ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు సిద్ధమయ్యాం.. ఇళ్లు ఇవ్వాలని నిర్ణయిస్తే చంద్రబాబు కోర్టుకు వెళ్లారు.. పేదలకు ఇళ్లు ఇస్తామంటే అడ్డుకున్నదెవరు? అంటూ మండిపడ్డారు సీఎం వైఎస్ జగన్.. ఒక్కరికైనా సెంట్ స్థలం ఇచ్చారా?. మనం స్థలం ఇస్తే కోర్టుకు వెళ్లి అడ్డుకున్నారు. ఒక్క ఇళ్లైనా ఇచ్చారా? అని నిలదీశారు.. ఇక, నేతన్న నేస్తం పథకం కింద రూ.970కోట్లు చేనేత కార్మికులకు అందించాం. మగ్గం ఉన్న ప్రతీ కుటుంబానికి చేయూతనిచ్చిన ప్రభుత్వం మనది.. కుల, మత, రాజకీయాలకు అతీతంగా లబ్ధి జరిగింది. గతంలో ఎప్పుడైనా ఇలాంటి పథకం అములు చేసిన సందర్భం ఉందా?. నేతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.3706 కోట్లు ఖర్చు చేశాం. 1.06లక్షల మందికి లబ్ధి జరిగింది. గతంలో లంచాలు ఇస్తే కూడా సంక్షేమ పథకం అందని పరిస్థితి ఉండేదని ఆరోపించారు సీఎం వైఎస్ జగన్..

# మోడీ వచ్చాక ఐఎస్ఐ దాడులు లేవు, మత కల్లోల్లాలు లేవు : కిషన్ రెడ్డి

హైద్రాబాదు మన జనప్రగతి ఏప్రిల్ 13:- పార్లమెంటు ఎన్నికలు బీజేపీకి ఎంతో ప్రతిష్టాత్మకంగా మారాయి. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి రావాలని కమలం పార్టీ భావిస్తోంది. దేశవ్యాప్తంగా 400 ప్లస్ సీట్లు టార్గెట్‌గా పెట్టుకోగా తెలంగాణలో డబుల్ డిజిట్ స్థానాల్లో గెలవాలని భావిస్తోంది. అందుకుగాను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ప్రచారంలో జోరు పెంచారు. వరుసగా ఖైరతాబాద్, సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించారు. ఖైరతాబాద్ సిగ్నల్ నుంచి కిషన్ రెడ్డి ప్రచార యాత్ర ప్రారంభమైంది. ఎన్బీటీ నగర్ లో కార్నర్ మీటింగ్ లో కిషన్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. దేశం కోసం, మన భవిష్యత్తు కోసం, మన రక్షణ కోసం ఓటెయ్యాలన్నారు. దేశం కోసం, మన కోసం సమర్థవంతంగా మోడీ పని చేస్తున్నాడని.. ఆయన వచ్చిన తర్వాత ఐఎస్ఐ దాడులు లేవు, మత కల్లోల్లాలు లేవన్నారు. భారత దేశంలో డాక్టర్లు తక్కువ కరోనా వస్తే అందరూ చనిపోతారని అన్నారు. కనిపించని మృత్యువు కరోనా మందును కనుగొన్నాం మనం.. కరోనా వ్యాక్సిన్ ఇచ్చి మన అందరి ప్రాణాలు కాపాడాడు మోడీ. కరోనా వచ్చినప్పుడు లాక్ డౌన్ ఉంటే ఆకలితో ఉండొద్దు అని ఉచిత రేషన్ బియ్యం ఇచ్చాడని తెలిపారు.కరోనా పోయిన కూడా మరో ఐదేళ్లు ఉచిత రేషన్ ఇవ్వాలని చెప్పాడు. పేదలకు ఐదులక్షల రూపాయలు వైద్యం కోసం ప్రధాని ఇస్తున్నారు.



హైదరాబాద్ లో గతంలో %×ూ×% దాడులు జరిగేవి. మత కల్లోల్లాలు, కర్ఫ్యూలు ఉండేవి. ఇప్పుడు అవి మచ్చుక కూడా లేవు. అందరిని ఒప్పించి, మెప్పించి రాముడి గుడి కట్టాడు మోడీ.. ఆయన లేకపోతే కరోనా పెద్దది అయ్యేది.. పాకిస్థాన్ ఉగ్రవాదం తగ్గేది కాదన్నారు. తెలంగాణను తండ్రి, బిడ్డ, కొడుకు దోచుకున్నారు. తెలంగాణలో దోచుకున్నది సరిపోక ఢిల్లీలో లిక్కర్ బీర్ వ్యాపారం చేసి జైలుకు పోయింది. అధికారం పోయిన అహంకారం తగ్గలేదు.. జనాలకు బుద్ధి లేక ఒడగొట్టారని అంటున్నారు. కాంగ్రెస్ వచ్చిన వందరోజుల్లో హామీలు అమలు చేస్తామని అన్నది. ఇంకా ఎటువంటి హామీ అమలు చేయలేదన్నారు కిషన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అంటే స్కామ్స్, దోచుకోవడం.. స్వాతంత్రం వచ్చిన తరువాత తొలి బీసీ ప్రధాని మోడీ. ఓటేసి గెలిపించాలని కోరుతున్నట్లు కిషన్ రెడ్డి కోరారు.

# మరోసారి అభిమానిపై చేయిచేసుకున్న బాలకృష్ణ

కదిరి మన జనప్రగతి ఏప్రిల్ 13:- బాలయ్య అంటే ముక్కుసూటి తత్వం బాలయ్య అంటే టెంపర్ బాలయ్య అంటే టెర్రర్ తేడా వస్తే ఆయన చేతితోనే సమాధానం చెబుతారు ఇది బయట ఉన్న టాక్. అయితే సినిమావాళ్లు మాత్రం ఆయన మనసు వెన్న అని చెబుతుంటారు. చిన్నపిల్లాడి మనస్తత్వం అని తమతో ఎంతో బాగుంటారని చెప్పడం చాలాసార్లు విన్నాం. కానీ వాళ్లు చెప్పే మాటలకు బాలయ్య బయట ప్రవర్తనకు పొంతన ఉండదు ఇప్పటికే చాలాసార్లు తమ అభిమానులపై చేయి చేసుకున్నారు కొట్టడం బాలయ్యకు కొట్టించుకోవడం ఆయన ఫ్యాన్స్‌కు అలవాటు అయిపోయినట్లుంది. ఇలాంటి ఘటనలు అడపా దడపా జరుగుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి అభిమానిపై చేయిచేసుకున్నారు బాలకృష్ణ. కదిరిలో బాలకృష్ణతో సెల్ఫీ కోసం ఫ్యాన్స్ ప్రయత్నించారు. ఒక్కసారిగా గుంపుగా వచ్చి నెట్టుకోవడంతో బాలయ్య ఆగ్రహానికి గురయ్యారు ఆగ్రహంతో అభిమానిని మోచేతితో కొట్టారు. ప్రజంట్ ఈ వీడియో నెట్టింట వైరల్ మారింది.అయితే బాలయ్య స్థాయి సెలబ్రిటీలు ఎవరు బయటకు వెళ్లినా బౌన్సర్లను పెట్టుకుంటూ ఉంటారు. ఫ్యాన్స్ ఎగబడినప్పుడు బౌన్సర్లే తొయ్యడం, నెట్టడం వంటివి చేస్తుంటారు. కానీ బాలకృష్ణ మాత్రం బౌన్సర్లను పెట్టుకోరు. తన ఫ్యాన్స్‌ను మందలించినా, వాయించినా



అది తానే అయి ఉండాలని.. తన అభిమానులపై మరొకరు చేయి చేసుకోవడం ఆయనకు ఇష్టం ఉండదని ఓ సెలబ్రిటీ గతంలో వ్యాఖ్యానించారు.

# మేనత్త వైఎస్ విమలారెడ్డి పై సంచలన వ్యాఖ్యలు

కడప మన జనప్రగతి ఏప్రిల్ 13:- మేనత్త వైఎస్ విమలారెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేసిన ఏపీ సి సి చీఫ్%ఱ% కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ విమలమ్మ మాకు మేనత్త మేము ఆధారాలు లేకుండా మాట్లాడటం లేదు వివేకా హత్య విషయంలో మేము ఆరోపణలు చేయడం కాదు సిబిఐ చూపించిన ఆధారాలు మాత్రమే మేము ఎత్తి చూపిస్తున్నాం ఆధారాలు ఉండబట్టే మాకు తెలిసింది అని అన్నారు అందుకే మేము మాట్లాడుతున్నాం

ఈ హత్యా రాజకీయాలు ఆగాలని కొట్లాడుతున్నాం అని పేర్కొన్నారు అదేవిధంగా హంతకులు చట్టసభల్లో వెళ్ళొద్దని పోరాటం చేస్తున్నాం విమలమ్మ కొడుకు కి జగన్ వర్క్ ఇచ్చారు అని తెలిపారు ఇప్పుడు ఆర్థికంగా బల పడ్డారు అందుకే జగన్ వైపు మాట్లాడుతున్నారు అని అన్నాను ఇక్కడ చనిపోయింది సొంత అన్న అని విమలమ్మ తెలుసుకోవాలి సూచించారు వివేకా ఎంత చేశారో విమలమ్మ మరిచి పోయింది విమలమ్మ కి వయసు మీద



పడింది

అందులో ఎండా కాలం అందుకే ఇలాంటి మాటలు మాట్లాడుతుంది అని మీడియాతో మాట్లాడారు

# వైసీపీలోకి టీడీపీ,బీజేపీ,జనసేన,కాంగ్రెస్ నేతలు

గుంటూరు మన జనప్రగతి ఏప్రిల్ 13:- ఓవైపు మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర నిర్వహిస్తూనే మరోవైపు ఇతర పార్టీల నేతలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే పనిలో పడిపోయారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. ప్రతీ రోజూ ఇతర పార్టీల నుంచి వైసీపీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి.. ఇక, శనివారం తెలుగుదేశం, జనసేన, భారతీయజనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీల నుంచి కొందరు నేతలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు గుంటూరు జిల్లా నంబూరు బైపాస్ నైట్ స్టే పాయింట్ వద్ద గుంటూరు పశ్చిమ, గుంటూరు తూర్పు, ప్రత్తిపాడు, మంగళగిరి నియోజకవర్గాలకు చెందిన టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్ నుంచి వైయస్సార్సీపీ లో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు జగన్. గుంటూరు పశ్చిమ నియోజవర్గం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు జనసేన రాష్ట్ర కన్వీనర్ వీరశెట్టి సుబ్బారావు ఇక, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందు సాంబశివరావు, బీజేపీ స్టేట్ కో కన్వీనర్ డాక్టర్ టీవీ రావు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు తెలుగుదేశం పార్టీ నుంచి గుంటూరు టీడీపీ జిల్లా కన్వీనర్ బైరా అజయ్‌బాబు, గుంటూరు జిల్లా టీడీపీ కార్మిక సంఘం అధ్యక్షుడు నాగగౌడ్, మైనార్టీ నేత షేక్ షాజిత్ కూడా వైసీపీ గూటికి చేరినవారిలో ఉన్నారు మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి గుంటూరు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఉస్మాన్ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఈ కార్యక్రమంలో మంత్రులు విడదల రజిని, అంబటి రాంబాబు సజ్జల రామకృష్ణా రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు.



# మజ్జిగ పంపిణీ

# వికలాంగుడైన ఆదర్శనీయమైన వ్యక్తి జనార్దన్ రెడ్డి

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 13:- పులివెందుల పట్టణంలోని పలు ప్రాంతాలలో మొబైల్ వ్యాన్ ద్వారా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని వికలాంగుడైన కలిగిరెడ్డి జనార్దన్ రెడ్డి సహృదయంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు ప్రధాని కూడళ్ల లో మరియు వివిధ పాఠశాల వద్ద ఉచితంగా చల్లని మజ్జిగను పంపిణీ చేస్తున్నాడు వికలాంగుడైన మనోధైర్యాన్ని కోల్పోకుండా నలుగురికైనా ఆదర్శంగా ఉండాలని సంకల్పంతో ఏదో విధంగా స్వచ్ఛంద కార్యక్రమాలలో జనార్దన్ రెడ్డి పాల్గొంటారు అందులో భాగంగానే ఎండలు బాగా ఎక్కువ ఉన్న సందర్భంలో పులివెందుల నియోజకవర్గం వ్యాప్తంగా పాఠశాలలు మరియు ప్రధాన సెంటర్లలో ప్రతిరోజు ఏదో ఒకచోట మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుంది అదే కొందరైతే రాజకీయాలకు ఉపయోగపడతాయి ని ఫ్లెక్సీ ఏర్పాటు చేయించుకొని గొప్పలు చెప్పుకొని మజ్జిగ పంపిణీ చేస్తున్న మీరు పంపిన చేస్తున్న అంటూ ఆర్భాటం చేసే వారికి ఈ జనార్దన్ రెడ్డికి చాలా వ్యత్యాసం ఉందని చెప్పుకోవచ్చు ఏది ఏమైనాపటికి జనార్దన్ రెడ్డి చేస్తున్న సేవలు అభినందనలు ఏమని చెప్పుకోవచ్చు



# నేడు శిల్పారామం సాంస్కృతిక కార్యక్రమాలు

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 13:- వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం 5.40 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ యువకిషోర్, యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, పులివెందుల వారి చిన్నారులచే క్లాసికల్, జానపద మరియు వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడును. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమమును జయప్రదం చేయవలసినదిగా పిలుపునివ్వడం జరిగింది

మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
14 -04-2024

# పులివెందులలో గెలిపి ధ్యేయంగా టిడిపి ఎన్నికల ప్రచారం

పులివెందుల మన జనప్రగతి ఏప్రిల్ 13:- పులివెందుల నియోజకవర్గంలో వచ్చే సార్వత్రిక ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా టిడిపి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తోంది. టిడిపి అభ్యర్థి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబ సభ్యులు కూడా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. కూటమి భాగస్వామ్యులైన జనసేన బిజెపి కూడా కూటమి అభ్యర్థి అయిన బీటెక్ రవికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్నారు. పులివెందుల పట్టణంలోని నగరిగుట్టలో శనివారం



ఉదయం బీటెక్ రవి తనయుడు మా రెడ్డి రామిరెడ్డి ఆయన సోదరుని కుమార్తె డాక్టర్ మా రెడ్డి సాహితీ రెడ్డిలు టిడిపి అభ్యర్థులైన ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి ల సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. నగరి గుట్టలో ఇంటింటిని తిరుగుతూ ఎంతో ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను ఆలకిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. టిడిపి మేనిఫెస్టో లోని పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు . టిడిపి ప్రచురించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రతి ఓటరుకు అందజేస్తూ తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరుతున్నారు . మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాల గురించి మహిళలకు వివరిస్తున్నారు . కచ్చితంగా రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అప్పుడు పులివెందుల ప్రాంత ప్రజలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ప్రభుత్వం చేస్తుందని ప్రజలకు చెబుతున్నారు ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి నాయకులు, భాస్కర్ రెడ్డి ,మహబూబ్ బాషా ,కాసిం వల్లి లక్ష్మీదేవి రమీజా తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పనిచేయని మంచినీటి శుద్ధి కేంద్రం పట్టించుకోని అధికారులు నాయకులు.

- మున్నాళ్ళ ముచ్చటగా కేంద్రం ఏర్పాటు
-బోరు కబ్జా
ఆమిద్యాలలో దాహం దాహం కేకలు





ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 13:- ఆమిద్యాల మేజర్ గ్రామపంచాయతీలో పలు సమస్యలు వేళ్ళు ను కున్నాయి అటు అధికారులు ఇటు నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదు. 2019లో తెదేపా హయాంలో ప్రధాన వీధిలో గ్రామీణుల తాగునీటి అవసరాల కోసం మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో జెసి దివాకర్ రెడ్డి తనయుడు జెసి పవన్ కుమార్ రెడ్డి ఎంపీ అభివృద్ధి నిధులతో ఈ మంచినీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంచినీటి శుద్ధి కేంద్రం పట్టుమని మూడు నెలలు కాకమునుపే కేంద్రాన్ని మూసివేశారు. నీటి శుద్ధి కేంద్రానికి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో అప్పట్లో మూత వేశారు. నీటి శుద్ధి కేంద్ర నిర్వహణ బాధ్యత సంపూర్ణంగా తానే తీసుకుంటానని అప్పట్లో యువ నాయకుడు జెసి పవన్ కుమార్ రెడ్డి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. 2019 నుంచి 2024 వరకు మంచినీటి శుద్ధి కేంద్రం పునరుద్ధరణ బాధ్యత అటు అధికారులు గానీ ఇటు రాజకీయ నాయకులు గానీ తీసుకోలేదు.గ్రామం లో పలు బోర్లు మరమ్మత్తుకు నోచుకున్నాయి. గ్రామీణులు దాహం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, చిన్నపిల్లలు గుక్కెడు నీటి కోసం దూర ప్రాంతంలో ఉండే బోరు బావులు తోట బావుల్లోకి వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. తాగునీరు రక్షిత మంచినీరు సరఫరా గగనమైంది.. గ్రామంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ఓ బోరును యతే చ్ఛగా ఓ ప్రైవేటు వ్యక్తి కబ్జా చేసుకున్నారు. స్థానికులు కొందరు పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు, బరిలో నిలిచిన ఎమ్మెల్యే అభ్యర్థులు తక్షణమే స్పందించి మంచినీటి కేంద్ర పునరుద్ధరణ చర్యలు చేపట్టాలి. అట్లు కాని పక్షంలో ఓట్ల కోసం ప్రచారానికి వచ్చే నాయకులకు తగిన బుద్ధి చెబుతామని స్థానికులు ఓ ప్రకటనలో హెచ్చరించారు.

# 5 వందల కుటుంబాలు టిడిపిలో చేరిక.

## పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోట్ల



డోన్ మన జనప్రగతి ఏప్రిల్ 13:- డోన్ అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీల అభ్యర్థి అయినా కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగు యువత నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి సూచనలతో దాదాపు 500 కుటుంబాలు వైసిపి పార్టీని వదిలి తెలుగుదేశం పార్టీ లో చేరారు. జగన్ పాలన విధానాలు నచ్చక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కాకుండా పోలీస్ వారి సహాయంతో ప్రభుత్వాన్ని ఆరాచకాలతో, అబద్ధాలతో రాష్ట్రాన్ని సుడిగుండంలా తయారుచేసిన ఈ జగన్ ను ఇంటికి పంపాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయి మన కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి రాష్ట్ర మంత్రిగా పాలన చేసినప్పుడే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖడోన్ మండలంలోని కమలాపురం గ్రామ సర్పంచ్ అర్జున్ రెడ్డి , లక్క సాగరం లక్ష్మీరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు బిజెపి, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చలివేంద్రానికి సహాయం

యాడికి మన జన ప్రగతి ఏప్రిల్ 13 :-యాడికి మండల కేంద్రంలోని బస్ షెల్టర్ లో జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత చలివేంద్రానికి తన వంతు సహాయంగా జేసీ దివాకర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ హరినాథ్ రెడ్డి 20 రోజులకు సరిపడా రూ. 2000 విలువ చేసే నీటిని చలివేంద్రానికి పంపిస్తానన్నారు జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు బస్ షెల్టర్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రిన్సిపల్ హరినాథ్ రెడ్డి పేర్కొన్నారు. మీరు చేసే సేవకు నా వంతు సహకారం అందిస్తానన్నారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సహకరించిన ప్రిన్సిపల్ కు జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

# వడదెబ్బ పై అవగాహనా ర్యాలీ

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 13:- బొమ్మనహాల్ మండల పరిధిలోని శనివారం దర్గా హొన్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కందేపల్లి గ్రామం నందు ప్రజలకు వడదెబ్బ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఫియా సుల్తానా మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నదని ప్రజలు ఎండకు ఎక్కువ తిరగరాదు,అని దాని వలన వడదెబ్బ తగులుతుంది,అని కళ్ళు తిరగడం,వాంతులు రావడం, అలసట,నీరు ఎక్కువగా దప్పిక కావటం,నీరసం,మొదలయిన డీ. హైడ్రేషన్ లక్షణాలు కనపడతాయి, అని వెంటనే కొబ్బరి నీళ్ళు,మజ్జిగ, గంజి,ఓ.ఆర్.ఎస్,ద్రావణం తాగడం ద్వారా కొంతవరకు వడదెబ్బ నుండి కాపాడుకోవచ్చు అన్నారు,అలాగే క్షయ వ్యాధిపై కూడా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో,పీ. హెచ్.ఎం,సుశీల, సూపర్ వైజర్ జయభారతి,ఆరోగ్య కార్యకర్తలు,జైరాజ్,మస్తాన్,ఉమా దేవి,ఎం.ఎల్.హెచ్.పీ,గాయత్రి,ఆశా కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు,





# ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థినిలు రూపాన తండాలో హర్షాతిరేకాలు

ఉరవకొండ మన జనప్రగతి ఏప్రిల్ 13:- వజ్రకరూరు మండలం రూపాన గ్రామానికి చెందిన ఆర్ హేమ నాయక్ కుమార్తెలు అంజలి భాయ్ ద్వితీయ సంవత్సరం బైపిసి నందు 923 మార్కులతో ప్రతిభ కనపరిచారు అలాగే రెండవ కుమార్తె రాజేశ్వరి బాయ్ ప్రథమ సంవత్సరం బైపిసి నందు 392 మార్కులతో కళాశాలలో ద్వితీయ స్థానం తో ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా పేద విద్యార్థినిలు ఇంటర్మీడియట్ నందు మంచి మార్కులతో ఉత్తీర్ణులైనందున హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బంజారా సంఘం నాయకులు ఎస్కే సుబ్రహ్మణ్యం నాయక్ మాట్లాడుతూ పేదలకు విద్య ఒక్కటే అసలైన ఆస్తి అని విద్య ద్వారానే సమాజంలో మనుగడ గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు ఉత్తర్ణియులైన బాలికలు అంజలి భాయ్ రాజేశ్వరి భాయ్ విద్యలో ప్రతిభ కనబరిచి తల్లితండ్రుల పేరును నిలపాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలని సమాజాన్ని కూడా సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు కాలేజ్ ఆఫ్ ఎక్సెన్స్ శ్రీకాళహస్తి నందు చదువుకుంటున్నారు ప్రతి ఒక్కరూ వారిని స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని తద్వారా జీవితాలలో మంచి మార్పులు వస్తాయని పేర్కొన్నారు ఈ సందర్భంగా బంజారా సంఘం నేత కేశవ నాయక్ దాసు నాయక్ మాజీ జడ్పిటిసి తులసీదాసు నాయక్ బి జి ఎస్ జాతీయ అధ్యక్షులు మహేష్ బంజారా తదితరులు హర్షం వ్యక్తం చేశారు





# పోటీ పరీక్షల్లో సత్తా చాటిన ఆర్.డి.టి,కాలనీ విద్యార్థులు

బొమ్మనహాల్ మన జనప్రగతి ఏప్రిల్ 13 :- బొమ్మనహాల్ మండల పరిధిలోని గోవిందవాడ గ్రామ ఆర్డిటి కాలనీ ఎం.పి.పి,ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఈ విద్యా సంవత్సరంలో మండల విద్యాధికారుల ప్రోత్సాహంతో,ఆ పాఠశాలలో చదువుతున్నటువంటి నాలుగో తరగతి విద్యార్థిని, విద్యార్థులు గత కొన్ని రోజుల క్రితం జరిగిన అంబేద్కర్ గురుకులం పాఠశాల నిర్వహించిన 5వ తరగతి పోటీ పరీక్షలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగింది,ఈ పోటీ పరీక్షలలో నలుగురు విద్యార్థిని విద్యార్థులకు సీట్లు కైవసం చేసుకున్నారు,సీట్లు కైవసం చేసుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులు కలసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు,





సీట్ల సాధించిన విద్యార్థులు

గద్దె బృందాశ్రీ, గుబ్బట్టి స్వర్ణ ప్రియ, కే.మహిమ కీర్తన, గబుక బాహుబలి నలుగురు అమ్మాయిలలో ఉరవకొండ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో సీట్లు రావడం జరిగింది, అంతేకాకుండా గత పది సం"నుండి ఈ పాఠశాల నందు దాదాపు 30 మంది నుంచి 40 మంది వరకు విద్యార్థులు గురుకుల పాఠశాలలో మరియు మోడల్ పాఠశాలలో సీట్లు రావడం ఎంతో సంతోషకరమని, ఆర్డిటి కాలనీ వాసుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్,ఉలిగప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సి.రాజ్ కుమార్,ఉపాధ్యాయులు ఎ.నాగిరెడ్డి,యల్,కృష్ణయ్య,మరియు,ఆర్డిటి కాలనీ గ్రామస్తులు, రాజశేఖర్,పరమేశ్వర,మారెన్ బసవరాజు,గంగరాజు,మునిస్వామిరాజు,అదెప్ప,ఆనంద్,వన్నారుస్వామి,తదితరులు పాల్గొని,మండల విద్యాశాఖ అధికారులకు మరియు ఉపాధ్యాయులకు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు,

# వైసిపిలో చేరిన పలుకుటుంబాలు

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 13 :- మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీకి చెందిన మారరాజు, బండారు చెన్నప్ప, మాధవ చౌడయ్య, పద్మనాభం రాముడు, రంగారావు, వలి సాహెబ్, చంద్ర రామచంద్ర, నాగప్ప, పురుషోత్తం, రంగారెడ్డి తో పాటు 50 మంది టీడీపీ వీడి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ లోకి చేరారు ఈ సంధర్భంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై వైఎస్సార్సీపీ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు బాల రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి వెన్నపూస వెంకటరామిరెడ్డి, నగరూరు బ్రహ్మానందరెడ్డి, ఉప సర్పంచ్ కాస చంద్రమోహన్, తదితర నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
14 -04-2024

# కార్పెంటర్ షాప్ ప్రారంభించిన చవ్వా



యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 13:- మండల కేంద్రంలోని కోన రోడ్డు సర్కిల్లో చవ్వా గోపాల్ రెడ్డి కార్యాలయం వెనుక కార్పెంటర్ నాగేష్ కు చెందిన కార్పెంటర్ షాపును శనివారం టిడిపి సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి ప్రారంభించారు. కార్పెంటర్ నాగేష్ కు అభినందనలు తెలిపారు. కార్పెంటర్ షాప్ ( తోపడా మిషన్ ) ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతానని కార్పెంటర్ నాగేష్ చెవ్వ గోపాల్ రెడ్డి ని సంప్రదించగా గోపాల్ రెడ్డి తన సొంత స్థలంలో షెడ్డు ఏర్పాటు చేసుకోమన్నారు. దీంతో కార్పెంటర్ నాగేష్ షాప్ ను ఏర్పాటు చేసుకున్నారు. తాను ఉపాధి పొందేందుకు సహృదయంతో స్థలమిచ్చిన దాతతో షాపును ప్రారంభోత్సవం చేయించడం సంతోషంగా ఉందని కార్పెంటర్ నాగేష్ పేర్కొన్నారు. కార్పెంటర్ నాగషే కాక గోపాల్ రెడ్డి స్థలంలో దాదాపు వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ 20 మంది ఉపాధి పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గండికోట లక్ష్మణ్, కొనుప్పలపాడు రామకృష్ణ, స్థానిక షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం.



మంత్రాలయం మన జనప్రగతి ఏప్రిల్ 13:- సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎమ్మిగనూరు డి.ఎస్.పి సీతారామయ్య ,సీఐ ప్రసాద్ ఆదేశాల మేరకు కౌతాళం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి 3 లక్షల విలువలు చేసే కర్ణాటక మధ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.బాపురం చెక్ పోస్ట్ సమీపంలో, గోతులదొడ్డి గ్రామానికి చెందిన దుర్గయ్య, హనుమేష్, నగేష్ నుండి 20 బాక్సుల 90 ఎం ఎల్, పరిమాణం గల 1920 టెట్రా కర్ణాటక మద్యం పాకెట్లను, రెండు మోటార్ సైకిళ్లు , స్వాధీనం చేసుకున్నారు. నిందితులు ముగ్గురిని పట్టుకోగా ఒకరు పరరి అయ్యా డ నీ. వారిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. కౌతాలం ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి ని,మరియు సిబ్బంది నారాయణ, నరేంద్ర, మద్దిలేటి, రంగన్న లను అభినందించారు.

# పిఠాపురం పై ప్రత్యేకంగా ఫోకస్ అవసరం లేదు

పిఠాపురం మన జనప్రగతి ఏప్రిల్ 13:- జనసేన అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేస్తుండడంతో.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిఠాపురం నియోజకవర్గంపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్టుగా తెలుస్తోంది.. ఇక, పిఠాపురం వైసీపీ అభ్యర్థి వంగా గీత, కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం.. పిఠాపురం సిట్టింగ్ ఎమ్మెల్యేతో ప్రత్యేకంగా సమావేశమైన వైసీపీ ఎంపీ, రీజనల్ కో ఆర్డినేటర్ మిథున్ రెడ్డి.. ఎన్నికల వ్యూహాలపై చర్చించినట్టుగా తెలుస్తోంది.. అయితే, ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడిన ఆయన.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పిఠాపురం ఒకటి.. దానికోసం ప్రత్యేకంగా ఫోకస్ చేయాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు.



భీమవరం, గాజువాకలో ఓడిపోవడంతో పవన్ కల్యాణ్.. ఇక్కడ కొత్తగా ప్రచారం చేసుకుంటున్నాడన్న ఆయన.. పిఠాపురంలో మా అభ్యర్థి బలంగా ఉంది.. కొత్తగా మేం ప్రత్యేకంగా దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు.

పవన్ కల్యాణ్ తన పార్టీలో మొదటినుంచి ఉన్న ఎంతమందికి న్యాయం చేశాడు? అని ప్రశ్నించారు ఎంపీ మిథున్‌రెడ్డి.. ఎంతమంది దగ్గర డబ్బులు తీసుకుని పవన్ టికెట్లు ఇచ్చాడు? అని నిలదీశారు. ఇక, మా సోషల్ ఇంజనీరింగ్ రాష్ట్రవ్యాప్తంగా ఉంది.. అధికారంలోకి వచ్చేది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు.. మరోవైపు.. తనపై కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు గుప్పించారు మిథున్‌రెడ్డి.. కిరణ్ కుమార్ రెడ్డి పేరు గొప్ప ఊరుదిబ్బ అని ఎద్దేవా చేశారు.. తన ఆస్తులు కాపాడుకోవడానికి కిరణ్ కుమార్ రెడ్డి.. బీజేపీలోకి వెళ్లాడని ఆరోపించారు. నియోజకవర్గంలో ఎప్పుడైనా..? ఎవరికైనా..? సాయం చేశాడా? అంటూ కిరణ్ కుమార్ రెడ్డిని నిలదీశారు ఎంపీ మిథున్ రెడ్డి.

# ఎన్నికల ప్రచారంలో జోరు పెంచిన పుట్టా సుధాకర్ యాదవ్.

దువ్వూరు మన జనప్రగతి ఏప్రిల్ 13:- సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సాగుతున్న ప్రచార కార్యక్రమంలో జోరు పెంచిన ఎన్డిఏ మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్. ఈ సందర్భంగా కడపజిల్లా దువ్వూరు మండలం గుడిపాడు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు,అనంతరం వైసీపీలో ఉన్న తుమ్మల పెద్ద కొండారెడ్డి తన వర్గీయులతో కలిసి తెదేపా చేరారు



వారిని తెదేపా కండువాలు కప్పి సుధాకర్ యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పండితి మల్హోత్రా, దువ్వూరు మండల టిడిపి అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, దువ్వూరు పట్టిన అధ్యక్షుడు పాపినేని రాంబాబు, దువ్వూరు మండలం టిడిపి జనసేన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీకి మరో అవకాశం ఇవ్వండి

వైసీపీ యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డి

ప్రొద్దుటూరు, మన జనప్రగతి ఏప్రిల్ 13:- వైసీపీకి ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని వైసీపీ యువ నాయకులు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డి కోరారు. శనివారం మే 13 వ తారీకున జరగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ప్రొద్దుటూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మద్దతుగా ఆయన తనయుడు రాచమల్లు రాఘవేంద్ర రెడ్డి మున్సిపల్ పరిధిలోని నాలుగు మరియు ఐదు వార్డులలో గల అపార్ట్మెంట్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ ప్రాంతాలలో ప్రతి గడప తొక్కి వైసీపీ పాలనలో అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలను ఆయన ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా మరొకసారి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి, ఎంపీగా వైయస్ అవినాష్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రాయపరెడ్డి, భారీగా యువకులు పాల్గొన్నారు.



# ఈ నియోజకవర్గంలో బాబాయ్ వర్సెస్ అబ్బాయి
## ఎన్నికల ప్రచారంలో ఇరుపార్టీల జోరు

హైదారాబాద్ మన జనప్రగతి ఏప్రిల్ 13:- ప్రస్తుతం ఎన్నికలు అనేక ఆసక్తికర పరిణామాలకు వేదికలవుతున్నాయి. బంధుత్వాలు, బంధాలు మరచి ప్రజాక్షేత్రంలో నువ్వా.. నేనా అంటున్నారు నేతలు. అలాంటి ఆసక్తికరపరిణామాలకు పాలమూరు పార్లమెంట్ పోరు వేదికయ్యింది. బాబాయ్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటే.. అబ్బాయ్ మాత్రం ఆయనకు వ్యతిరేకంగా ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి కోసం పనిచేస్తున్నారు. ఎవరా బాబాయ్, అబ్బాయ్ పూర్తి వివరాలు తెలుసుకుందాం.పార్లమెంట్ ఎన్నికల వేళ పాలమూరులో ఆసక్తికరమైన రాజకీయపరిణామాలకు చోటుచేసుకుంటున్నాయి. బాబాయ్ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటే.. అబ్బాయ్ మాత్రం ఆయనకు వ్యతిరేకంగా ఇంకో పార్టీలో పనిచేస్తున్నారు. నేరుగా ప్రత్యర్థులు కాకపోయిన బాబాయ్?కు వ్యతిరేకంగా అబ్బాయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మహబూబ్?నగర్ సిట్టింగ్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి మరోసారి గులాబీ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. అయితే ఆయన సొంత అన్న కుమారుడు మన్నే జీవన్ రెడ్డి మాత్రం కాంగ్రెస్?లో చేరి బాబాయ్?కు వ్యతిరేకంగా ప్రచారానికి సిద్ధం అవుతున్నారు. మన్నే జీవన్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ముందువరకు బీఆర్ఎస్?వైపే ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున టికెట్ సైతం ఆశించారు. అయితే ఎన్నికల ఫలితాల అనంతర పరిణామాలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవలే జరిగిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ సైతం చేశారు. ప్రస్తుతం ఆ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు.అయితే గత ఎంపీ ఎన్నికల్లో బాబాయ్ గెలుపు కోసం కీలక పాత్ర పోషించిన అబ్బాయ్ ఇప్పుడు ప్రత్యర్థి పార్టీ వైపు ఉండడం గమనార్హం. రేపో మాపో పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి బాబాయ్ మన్నే శ్రీనివాస్ రెడ్డి సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో అబ్బాయ్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి విజయం కోసం ప్రచారం చేయకుండా ఉండలేని పరిస్థితి. అందులోనూ మన్నే జీవన్ రెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించడంతో ఆయన సేవలను పార్లమెంట్ పరిధిలోని జడ్చర్ల అసెంబ్లీ సెగ్మెంట్?లో వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. దీంతో అధిష్టానం మాట వినక తప్పని పరిస్థితి జీవన్ రెడ్డికి ఎదురవుతోంది. ఇన్ని రోజులు వ్యాపారవేత్త మన్నే సత్యనారాయణ రెడ్డి కుటుంబం అంటేనే ఉమ్మడిగా ఉండేది. కానీ కుటుంబ సభ్యుల రాజకీయ ప్రవేశం నేపథ్యంలో ఎన్నికల బరిలో ఇంటిపోరు తప్పేలా లేదు. కాంగ్రెస్ అభ్యర్థి తరఫున అబ్బాయ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా బాబయ్ ఈ ఆసక్తికరమైన పోరులో ఎవరిదిపై చేయి తెలియాలంటే ఎన్నికలు ముగిసి ఫలితాలు వచ్చేవరకు వేచిచూడాల్సిందే




# వైఎస్ జగన్,అవినాష్ రెడ్డిలను గెలిపించాలి

డాక్టర్ ఈసీ దినేష్ రెడ్డి

వేముల మన జన ప్రగతి ఏప్రిల్ 13:- మే 13న జరగబోయే ఎన్నికల సమరంలో పులివెందుల నియోజకవర్గం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా,అలాగే కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డిలకు మీ అమూల్యమైన ఓటును వేసి వేయించి ఎన్నడూ లేని విధంగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి బావమరిది ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు డాక్టర్ ఈ.సీ దినేష్ రెడ్డి పేర్కొన్నారు.ఆయన శనివారం వేముల మండల పరిధిలోని పెర్నపాడు మరియు గొల్లల గూడూరు గ్రామలలో ప్రచారణకు విచ్చేయగా వేముల మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివారెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి(వేల్పుల రాము),జడ్పిటిసి కోగోటం వెంకట బైపరెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవిలు ఆయనకు ఘన స్వాగతాన్ని పలికి పూలమాల వేసి దుశ్యాలు వాళ్ళతో సన్మానించారు.అనంతరం ఈ.సీ దినేష్ కుమార్ రెడ్డి మండల నాయకులతో కలిసి గ్రామంలోని ప్రతి గడప గడపకు తిరుగుతూ సీఎం జగన్ హయాంలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు గూర్చి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.ఏపీలో సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎం జగన్ రాష్ట్రానికి చాలా అవసరం అని,సీఎం జగన్ ఎన్నికల సమయంలో ఇచ్చే ప్రతి హామీని కూడా తూచా తప్పకుండా నెరవేరుస్తారని,గతంలో పరిపాలించినటువంటి ప్రభుత్వాల మాదిరి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కే వ్యక్తిత్వం కాదని,ఇచ్చిన మాటకు కట్టుబడే తత్వమని,ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోకు కట్టు బానిసల పనిచేస్తాడని,సీఎం జగన్ మోహన్ రెడ్డి హయాంలో విద్య,వైద్యం,మహిళా సాధికారతతో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని ప్రతి గడప గడపలో వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి,మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి,పిసిబి సభ్యులు మరక శివ కృష్ణ రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,సొసైటీ అధ్యక్షులు గంగిరెడ్డి,మాజీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,యువ నాయకులు నాగెళ్ళ పవన్ విశ్వేశ్వర్ రెడ్డి,నాగెళ్ళ హర్ష వర్ధన్ రెడ్డి,పెండ్లూరు నాగెళ్ళ మహేశ్వర్ రెడ్డి,రామిరెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,చల్లా సునీల్ కుమార్,సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,నాయకులు,కార్యకర్తలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.



మన జనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
14 -04-2024

# ఆవోపా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

## అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్

వేంపల్లె మన జనప్రగతి ఏప్రిల్ 13:- ఆవోపా ఆధ్వర్యంలో రేపు ఆదివారం హెూమియో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా ఆవోపా ద్వారా పేదలకు వివిధ రకాల వైద్య సేవలతో పాటు ఇతరత్రా సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు.ప్రముఖ హెూమియో డాక్టర్ క్రిష్టపాటి శేషపాణిచే వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నారన్నారు.స్థానిక వాసవి కళ్యాణ మండపం నందు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందని,పట్టణ ప్రజలు,పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.హెూమియో చికిత్స ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందాలని కోరారు.



# ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటిలో ఘనంగా ఉగాది వేడుకలు

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 13 :- ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటి, డా. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సీనియర్ సెకండరీ స్కూల్‌లో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఈ కార్యక్రమం పెండ్యాల సత్యనారాయణ శర్మగారి పంచాంగ శ్రవణంతో ప్రారంభమైంది. తరువాత ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటి ఉపాధ్యక్షులు ఎస్.ఎ.ఆలీషా, సి.బి.ఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.ఎన్.శర్మ ఆఫ్ ఎడ్యుకేషన్, ఢిల్లీ, ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటి కార్యదర్శి ఎస్. ఈశ్వర్ ప్రసాద్, ట్రజరర్ వి ఛటర్జీగారు, జాయింట్ ట్రజరర్ బి.వి.నాగేశ్వరరావు చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.ఉపాధ్యక్షుల వారు ఈ ఉగాది వేడుకలకు వచ్చినవారికి శు భాకాంక్షలు తెలుపుతూ ఈ ఉగాదిని ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారని, ఈ పండుగ రోజు షడ్రుచుల పచ్చడిని సేవిస్తారని, అలాగే డా. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ నాటిన చిన్నపాటి విత్తనం నేడు పెరిగి వటవృక్షమైందని ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటి పరిధిలో ఉన్న పాఠశాలలను కొనియాడారు. అలాగే కార్యదర్శి మాట్లాడుతూ మనం శ్రీ క్రోధి నామసంవత్సరంలోకి అడుగుపెట్టామని క్రోధి అనగా కోపమని మనమందరం ఈ సంవత్సరం ఆ క్రోధానికి విరుద్ధంగా ఉండాలని కోరారు. అలాగే దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌గారు అందరినీ ప్రేమించేవారని, ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటి తెలుగు ప్రజలను ప్రేమించినట్టు మరే సంస్థ ప్రేమించలేదని, ఈ సంస్థ తెలుగు భాషా, సంస్కృతుల పరిరక్షణ కోసం ఎంతో కృషిచేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్.ఎన్.శర్మ మాట్లాడుతూ ఈనాటి ఉగాది వేడుకలకు వచ్చినవారందరికీ ఉగాది శుభాకాంక్షలు చెబుతూ ఈ ఉగాది సంవత్సరంలో మీరు ఏర్పాటు చేసుకున్న లక్ష్యాలను సాధించాలని, ఆంధ్ర భాష అనేది చాలా సుసంపన్నమైన సంస్కృతి, నాగరికత కలిగిన భాషని, 1948లో డా. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ గారు ఈ ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించారని, ఈ సంస్థ పరిధిలో ఢిల్లోలో ఉన్న అన్ని పాఠశాలలు చాలా బాగా పనిచేస్తున్నాయని, దుర్గాబాయ్ గారు స్త్రీ అయి ఉండి ఇన్ని సంస్థలను స్థాపించడం నిజంగా హర్షించవలసిన విషయమని అన్నారు. విద్యార్థులందరూ యూనిక్‌గా వాళ్ళమటుకి వాళు ్ళ ఉండాలని భావిస్తున్నానని అన్నారు. విద్యార్థులు గురువులని గౌరవించాలని చెప్పారు. ఆ తర్వాత ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటి యాజమాన్య బృందం ముఖ్య అతిథిని సత్కరించి బంగారునందిని జ్ఞాపికగా బహుకరించారు. అలాగే ఆంధ్రా విద్యా సంఘం డా.బి.వి.నాథ్ టి. ఆర్. రావు మెమోరియల్ సీనియర్ సెకండరీ స్కూల్‌లో చదువుకొని ప్రస్తుతం శీ వేంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్న ఆచార్య వాజాల రవిగారిని, అలాగే 2022లో కేంద్ర సంగీత నాటక అకాడమీ ‘ఉస్తాద్ బిస్మిల్లాఖాన్’ యువ పురస్కారానికి ఎంపికైన కుమారి టి. రెడ్డిలక్ష్మిగారిని కూడా ఈ ఉగాది వేడుకలలో సత్కరించుకోవడం జరిగింది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, చివరిగా ప్రముఖ సినీ గాయకులు కొప్పోలు ప్రవీణ్ కుమార్, ఐశ్వర్య, బి. పవన్ చరణ్, సమీరా భరద్వాజ్‌లు తమ గానామృతంతో వీక్షకులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ.ఎస్ యాజమాన్య బృందం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వం

ప్రొద్దుటూరు మన జనప్రగతి ఏప్రిల్ 13:- రాష్ట్రంలో దోపిడీ ప్రభుత్వం నడుస్తుందని టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాత బ్రాండ్స్ మద్యం తీసివేసి జె బ్రాండ్ మద్యం ప్రవేశపెట్టాడని, నాసి రకం మద్యం తయారీ, అమ్మకాలు గురుంచి కనీస రికార్డులు కూడా ఉండవని విమర్శించారు. నాసి రకం మద్యం అమ్ముతూ జగన్మోహన్ రెడ్డి వేల కొట్ల రూపాయలు కొల్లగొట్టాడని తెలిపారు. దేశంలో కాదు ప్రపంచంలోనే అతి పెద్ద దోపిడీ ఏపీ మద్యం అమ్మకాలు అన్నారు.
నాసి రకం మద్యం త్రాగి వేల మంది ప్రజలు చనిపోతున్నారని, ఈ చావులకు జగన్మోహన్ రెడ్డి కారణమన్నారు. ప్రజలందరూ ఈ దోపిడీని గమనించాలని, రానున్న ఎన్నికలలో ఓడించాలని సూచించారు.

**వాలంటీర్లు రాజీనామా చేసి ఇబ్బందులకు గురికారాదు**



వాలంటీర్లు రాజీనామా చేసి ఇబ్బందులకు గురికారాదని నంద్యాల కొండారెడ్డి సూచించారు. కేవలం విధులలో కొనసాగే వారినే టిడిపి అధికారంలోకి వచ్చాక కొనసాగిస్తామని తెలిపారు. వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయడం సరికాదన్నారు. వాలంటీర్లను వైసీపీ దుర్వినియోగం చేసుకుంటోందని, వాలంటీర్లను వైసీపీ తరపున ప్రచారానికి వాడుకుంటున్నారని విమర్శించారు. వాలంటీర్లకు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే 10,000 జీతం ఇస్తారని, కావున వాలంటీర్లు గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చౌడం వెంకట కొండయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే ఏపీ అభివృద్ధి

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు, మన జనప్రగతి ఏప్రిల్ 13:- ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తేనే ఏపీలో అభివృద్ధి సాధ్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శనివారం ఆయన మునిసిపాలిటి పరిధిలోని 7వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. కాగా ఈ ప్రచారంలో భాగంగా స్థానిక నాయకులు బాబు, మద్దిలేటి 10 మంది కార్యకర్తలు వరదరాజులరెడ్డిని కలసి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి, వియస్ ముక్తియార్, మున్సిపల్ కౌన్సిలర్లు వైయస్ మహమ్మద్ గౌస్, వంగనూరు మురళీధరరెడ్డి, జంబాపురం రామాంజనేయులు, మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్, దేవగుడి గోపాల్ రెడ్డి, జనసేన నాయకులు పత్తి శివకళ్యాణ్, జిలాన్, మురళి, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ ఓనేష్ సుబ్బారాయుడు, శంకర్ రెడ్డి, రమణ, రాజేష్, నాగరాజు, చెన్నయ్య, రాజకులాయప్ప , కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అందరు కలసి శ్రామిదాం కూటమి అభ్యర్థిని గెలిపిదాం

అనంతపురం బ్యూరో మన జనప్రగతి ఏప్రిల్ 13:- అనంతపురం జిల్లా పామిడి మండలంలో మాజీ మంత్రి, కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పామిడి పట్టణంలోని పార్టీ కార్యాలయం లో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నకపోవడం విశేషం. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ... ఈ విషయంపై చింతిస్తున్నామని జరగబోయే సమావేశాలకు కూటమి నాయకులను, కార్యకర్తలను కలుపుకొని సమావేశాన్ని జయప్రదం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి సమాచారం అందజేసి ప్రతి ఒక్కరూ పాల్గొనికూటమి అభ్యర్థిని గెలిపించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్ప ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి దాసరి లక్ష్మీకాంతమ్మ, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్న గారి కుమార్, మండల కన్వీనర్ ముసల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, జనసేన అధ్యక్షులు ధనుంజయ, సీనియర్ నాయకులు పాళ్యం నారాయణ స్వామి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రక్రియలో పోలింగ్.. అత్యంత కీలకమైనది

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప మన జనప్రగతి ఏప్రిల్ 13 :- ఎన్నికల ప్రక్రియ లో పోలింగ్ ఘట్టం అత్యంత కీలకమైనదని, ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ పరిశీలన, అవగాహనతో చేపట్టాలని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు. శనివారం నగరంలోని గాంధీ నగర్ ఉన్నత పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల విధులకు నియమించిన ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు.. కడప రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ మధుసూదన్ అధ్యక్షతన శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పివోలు, ఏపీవోలకు పలు సూచనలిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ...
వచ్చే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరిపేందుకు ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు.. డెమో బ్యాలెట్ బాక్సులు, ఈవిఎం, వివిప్యాడ్ చూపిస్తూ.. వాటి నిర్వహణ ఎలా చేపట్టాలనే అంశాలను పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా వివరించడం.. పోలింగ్ ప్రక్రియలో విధులు నిర్వర్తించే వారికి ఎంతో ఉపయుక్తం అన్నారు. పోలింగ్ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా చూడాలని, ఎన్నికల సిబ్బంది ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలనిసూచించారు.
అనంతరం శిక్షణా కార్యక్రమం తీరును పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణాధికారి, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్.. శిక్షణకు హాజరైన పివోలు, ఏపివోల అటెండెన్స్ షీట్లను పరిశీలించారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వేముల మన జనప్రగతి ఏప్రిల్ 13:- నేడు అనగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శనివారం సాయంత్రం వేముల మండల జే.ఈ మేడ దినేష్ కుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.అందులో భాగంగా 33/11 కెవి వేముల సబ్ స్టేషన్ నందు గల వేముల టౌన్ ఫీడర్ మరమ్మత్తుల కోసం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు.అలాగే ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి తమకు సహరించాలని జే.ఈ దినేష్ కుమార్ కోరారు.



# జలియన్ వాలాబాగ్ ఘటనకు 105 ఏళ్లు.. లండన్ వెళ్లి మరీ ప్రతీకారం తీర్చుకున్న విప్లవీరుడు ఉధమ్ సింగ్ గురించి తెలుసా..

న్యూ ఢిల్లీ మన జనప్రగతి ఏప్రిల్ 13 :- జనరల్ డయ్యర్ను చంపాలని నిర్ణయం తీసుకున్న ఉధమ్ సింగ్.. భారతదేశ స్వాతంత్ర్యం కోరుకుంటున్న ఉన్న ఇతర దేశాలలోని వ్యక్తులను సంప్రదించడం ప్రారంభించాడు. అతను జపాన్, బర్మా, ఇటలీ, జర్మనీ, పోలాండ్ , ఫ్రాన్స్ నుండి విప్లవకారులను సంప్రదించాడు. అయితే 1927 సంవత్సరంలో, జనరల్ డయ్యర్ అనారోగ్యంతో మరణించాడు. విప్లవకారులకు ఆయుధాలు ఇచ్చాడనే ఆరోపణలపై ఉధమ్ సింగ్ను బ్రిటిష్ వారు జైలుకు పంపారు. అప్పటికీ ప్రతీకార భావం అతనిలో తగ్గలేదు బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుంచి విముక్తి పొందాలని భారతదేశంలో ఉద్యమం జరుగుతోంది.. అదే సమయంలో బ్రిటిష్ ప్రభుత్వం భారతీయులకు ఉచ్చు బిగించడానికి కొత్త చట్టాలను తీసుకువస్తోంది. వీటిలో ఒకటి రౌలత్ చట్టం. 1919లో రౌలత్ చట్టాన్ని ప్రవేశపెట్టినప్పుడు.. దీనిని భారతీయులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ చట్టానికి నిరసనగా 1919 ఏప్రిల్ 13న బైశాఖి రోజున అమృత్సర్లోని జలియన్వాలాబాగ్ వేదికగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

శాంతియుతంగా జరుగుతున్న సభలో వేలాది మంది పాల్గొన్నారు. అయితే ఎలాంటి ముందస్తు హెచ్చరికలు చేయకుండా బ్రిటిష్ అధికారి జనరల్ డయ్యర్ ఈ సమావేశంపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. జలియన్వాలాబాగ్లో వేలాది మంది చనిపోయారు. భారీ సంఖ్యలో గాయపడ్డారు. ఈ దురాగతానికి అప్పటి గవర్నర్ జనరల్ కూడా డయ్యర్కు మద్దతు పలికారు. జలియన్ వాలాబాగ్ మారణకాండ జరిగిన 21 ఏళ్ల తర్వాత ఉధమ్ సింగ్ ప్రతీకారం తీర్చుకున్నాడు. భారత చరిత్రలో చీకటి రోజు.. జలియన్ వాలాబాగ్ ఊచకోత శనివారం 105 సంవత్సరాలు పూర్తి చేసుకుందిబ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ఆదేశాలు జారీ బైసాఖి రోజు 13 ఏప్రిల్ 1919న రౌలత్ చట్టానికి వ్యతిరేకంగా అమృత్సర్లోని జలియన్వాలా బాగ్ సహా దేశవ్యాప్తంగా శాంతియుత ప్రదర్శన జరుగుతోంది. జలియన్వాలా బాగ్ సమావేశానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ ప్రదర్శన సమయంలో బ్రిటిష్ బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ తన బృందంతో అకస్మాత్తుగా అక్కడికి చేరుకున్నాడు. తన సైన్యంతో జలియన్ వాలాబాగ్ను అన్ని వైపుల నుండి చుట్టుముట్టాడు. జనరల్ డయ్యర్ ఎటువంటి హెచ్చరికలు ఇవ్వకుండా నిరాయుధ నిరసనకారులపై కాల్పులు జరపాలని ఆదేశించాడు. దీంతో బ్రిటీష్ సైనికుల చేతిలోని తుపాకులు గర్జించాయి. దీంతో జలియన్ వాలాబాగ్ మృతదేహాలతో నిండిపోయింది. ఈ కాల్పుల్లో వెయ్యి మందికి పైగా చనిపోయారు. ఒకటిన్నర వేల మందికి పైగా గాయపడ్డారు. ఆ సమయంలో పంజాబ్ గవర్నర్గాఉన్న మైఖేల్ ఓడ్వైర్ కూడా మారణకాండకు సాక్ష్యంగా నిలిచాడు. జనరల్ డయ్యర్తో పాటు నిలబడి వినోదంగా చూశాడు. ఉధమ్ సింగ్ మనసులో ప్రతీకార జ్వాల




జలియన్వాలాబాగ్లో జరిగిన ఊచకోత సమయంలో అక్కడ 20–21 ఏళ్ల యువకుడు కూడా ఉన్నాడు. అతని పేరు ఉధమ్ సింగ్. అనాథాశ్రమంలో పెరిగిన ఉధమ్ సింగ్ బ్రిటీష్ అధికారి జనరల్ డయ్యర్ చర్యలను తన కళ్లతో చూసినప్పుడు అతని హృదయంలో ప్రతీకార జ్వాల రాజుకుంది. ఈ ఘటనపై పంజాబ్తో పాటు యావత్ దేశంలో ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. ఇంత మంది మరణానికి కారణమైన జనరల్ డయ్యర్ను తన చేతులతో చంపాలని ఉధమ్ సింగ్ నిర్ణయించుకున్నాడు. దీని తరువాత ఉధమ్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న విప్లవకారులతో చేతులు కలిపాడు. ఉద్యమంలో చేరాడు వనరులను సేకరించడం ప్రారంభించిన ఉధమ్ సింగ్

ఉధమ్ సింగ్ మొదట గదర్ పార్టీలో చేరారు. ఆ తర్వాత ఆజాద్ పార్టీ పేరుతో సొంత పార్టీని స్థాపించి మెల్లగా తన లక్ష్యం దిశగా పయనించడం మొదలుపెట్టాడు. ఇంతలో షహీద్ భగత్ సింగ్ను కలిశాడు. మరోవైపు జనరల్ డయ్యర్ను చంపాలనే కోరిక మనసులో బలపడుతోంది. అందుకోసం వనరుల సేకరణ ప్రారంభించారు. ఇదిలా ఉండగా జలియన్వాలాబాగ్ ఊచకోతపై దర్యాప్తు చేసేందుకు అప్పటి భారత విదేశాంగ కార్యదర్శి ఎడ్విన్ మాంటెగ్ హంటర్ కమిషన్ను ఏర్పాటు చేశాడు. బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ ముందుగానే కాల్పులు జరపాలనే నిర్ణయం తీసుకుని జలియన్వాలాబాగ్కు వెళ్లినట్లు కమిషన్ ముందు అంగీకరించాడు. దీని తరువాత బ్రిగేడియర్ జనరల్ రెజినాల్డ్ డయ్యర్ కల్నల్ స్థాయికి దిగజారారు. మరోవైపు ఈ ఘటనపై ప్రపంచవ్యాప్తంగా బ్రిటిష్ వారిపై విమర్శలు తలెత్తాయి. జనరల్ డయ్యర్ పై తీవ్ర ఒత్తిడి ఏర్పడింది. దీంతో అతను 1920లో రాజీనామా చేసి, ఆరోగ్య కారణాలను చూపించి బ్రిటన్కు తిరిగి పంపించేశారు. ఎన్నో దేశాలు దాటి లండన్ చేరుకున్న ఉధమ్ సింగ్ అయితే జనరల్ డయ్యర్ను చంపాలని నిర్ణయం తీసుకున్న ఉధమ్ సింగ్.. భారతదేశ స్వాతంత్ర్యం కోరుకుంటున్న ఉన్న ఇతర దేశాలలోని వ్యక్తులను సంప్రదించడం ప్రారంభించాడు. అతను జపాన్, బర్మా, ఇటలీ, జర్మనీ, పోలాండ్ , ఫ్రాన్స్ నుండి విప్లవకారులను సంప్రదించాడు. అయితే 1927 సంవత్సరంలో, జనరల్ డయ్యర్ అనారోగ్యంతో మరణించాడు. విప్లవకారులకు ఆయుధాలు ఇచ్చాడనే ఆరోపణలపై ఉధమ్ సింగ్ను బ్రిటిష్ వారు జైలుకు పంపారు. అప్పటికీ ప్రతీకార భావం అతనిలో తగ్గలేదు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఉధమ్ సింగ్ 1934లో మారువేషంలో నైరోబీ, ఆఫ్రికా, బ్రెజిల్ తదితర దేశాల మీదుగా లండన్ చేరుకున్నాడు. అక్కడ కారు, రివాల్వర్ కొన్నాడు. జనరల్ డయ్యర్ మరణించినప్పటికి జలియన్వాలాబాగ్ మారణకాండలో డయ్యర్ తో పాటు నిలబడి కనిపించిన గవర్నర్ మైఖేల్ ను చంపాలని నిర్ణయించుకున్నాడు.

మైఖేల్ డయ్యర్ ఛాతీలోకి దూసుకెళ్లిన బుల్లెట్లు మార్చి 13, 1940న జలియన్వాలాబాగ్ మారణకాండ జరిగి 21 ఏళ్లు పూర్తయ్యాయి. లండన్లోని రాయల్ సెంట్రల్ ఏషియన్ సొసైటీకి చెందిన కాక్స్టన్ హాల్లో ఓ కార్యక్రమం జరిగింది. ఇందులో మైఖేల్ డయ్యర్ కూడా ప్రసంగం చేస్తున్నాడు. అక్కడకు ఉధమ్ సింగ్ రివాల్వర్ని పుస్తకంలో దాచుకుని అక్కడికి చేరుకున్నాడు. మైఖేల్ డయ్యర్ తన ప్రసంగంలో మరోసారి జలియన్ వాలాబాగ్ మారణకాండను ప్రస్తావిస్తూ, అవకాశం ఇస్తే జలియన్ వాలాబాగ్ మారణకాండను పునరావృతం చేస్తానని అన్నారు. ఇది విన్న ఉధమ్ సింగ్ తన రివాల్వర్ తో బుల్లెట్ల వర్షం కురిపించాడు. 21 ఏళ్ల క్రితం చేసిన శబథం నెరవేన తర్వాత ఉధమ్ సింగ్ నవ్వుతూ నిలబడ్డాడు. బ్రిటిష్ వారు అతన్ని అరెస్టు చేసి 1940 జూలై 31న లండన్లో ఉరితీశారు.

## ఎన్నికల సంఘానికి పురంధేశ్వరి లేఖ

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 13:- దేవాదాయ శాఖ సిబ్బందికి ఎన్నికల విధులను అప్పగించ వద్దంటూ బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. ఈ మేరకు శనివారం కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఆమె లేఖ రాశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేవాదాయ శాఖ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లు, బ్యూరోక్రసీలోని కొందరు ఉన్నతాధికారులు కలిసి సీఈఓ ముకేష్ కుమార్ మీనాకు సూచించినట్లు తెలిసిందని చెప్పారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలకు దేవాదాయ శాఖ సిబ్బంది సేవలను ఏనాడూ వినియోగించుకోలేదని గుర్తుచేశారు. ఈ విషయంలో గతంలో ఎన్నికల విధుల్లో పనిచేసిన అధికారుల నిర్ణయాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేవాదాయ శాఖ సిబ్బంది సాధారణంగా తమ పరిధిలోని దేవాలయాల్లో రోజువారీగా పరిపాలనా విధులు నిర్వర్తిస్తారని తెలిపారు. పరిపాలనలో ఏదైనా అంతరాయం ఏర్పడితే భక్తులు ఇబ్బందులు పడతారన్నారు. ఆలయాల్లో నిర్దిష్ట విధులను, ఆగమ శాస్త్ర మార్గదర్శకాలను ఆమోదించడం ద్వారా వాయిదా వేయలేరని చెప్పారు.




దేవాదాయ శాఖ సిబ్బంది అంతా హిందూ మతానికి చెందినవారే ఉన్నారని తెలిపారు. వారిని ఎన్నికల విధుల్లో నియమిస్తే ఒక మతానికి చెందిన వారి సేవలను మాత్రమే వినియోగించుకుంటున్నారని నిరాధార ఆరోపణలు వస్తాయన్నారు. ఏప్రిల్, మే, జూన్ కాలం ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుందని వివరించారు. ఇక్కడ ఉగాది, శ్రీరామనవమి, చందనోత్సవం, నృసింహ జయంతి, బ్రహ్మోత్సవాలు, గ్రామ దేవత వార్షిక వేడుకలు మొదలైన అనేక పండుగలు వస్తాయని గుర్తుచేశారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి మన జనప్రగతి ఏప్రిల్ 13:- మండలంలో కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో శనివారం రోజున గజ్జల పుష్పరాజ్, భార్య గజ్జల విజయ వీరి కుమార్తె దీపిక 21వ పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వారికి భోజనాలు సిద్ధపరిచారు.ఈ కార్యక్రమంలో వారి కుమారుడు ప్రభు రాజు, చిన్న కుమార్తె మానస మరియు బాలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు ఆశ్రమం ఫౌండర్ బత్తుల ప్రసాద్ ఆశ్రమంలోని వారంతా వారికి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## 100 బహిరంగ సభల్లో పాల్గొనేలాగా ఏర్పాట్లు

విజయవాడ మన జనప్రగతి ఏప్రిల్ 13:- మరోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా మేమంతా సిద్ధం బస్సు యాత్ర పేరుతో వైఎస్ జగన్ ప్రజల్లోకి వెళ్తున్నారు. బస్సు యాత్ర ఏప్రిల్ 24న శ్రీకాకుళం జిల్లాలో ముగియనుంది. బస్సు యాత్ర ముగిసిన వెంటనే శ్రీకాకుళం నుంచి నేరుగా సీఎం జగన్ పులివెందుల వెళ్లనున్నారు. ఏప్రిల్ 25న పులివెందులలో ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. అనంతరం అక్కడ నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి నాంది పలకబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల పరిధిలో 100 బహిరంగ సభల్లో పాల్గొనేలాగా ఏర్పాట్లు చేస్తుంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ప్రస్తుతం మేమంతా సిద్ధం బస్సు యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఏడు జిల్లాల్లో ముగిసిన నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల ప్రచారానికి వెళ్లబోతున్నారు. ఇప్పటివరకు మేమంతా సిద్ధం బస్సుయాత్ర అలాగే సిద్ధం బహిరంగ సభలు జరిగిన పార్లమెంటరీ కేంద్రాలను మినహాయించి మిగిలిన నియోజకవర్గాల్లో రోజుకి నాలుగు నుంచి ఐదు సభలు ఉండేలాగా కార్యాచరణను సిద్ధం చేస్తుంది వైసీపీ. అందుకోసం ప్రత్యేకించి ఇన్చార్జిలను సైతం నియమించబోతోంది. వీటికోసం ప్రత్యేకంగా ఏఏ నియోజకవర్గాల్లో సభలు జరగాలి ఏ నియోజకవర్గాల్లో పర్యటించాలి, ఎప్పుడు పర్యటించాలి, ఎలా పర్యటించాలి అనే దానిపైన రూట్ మ్యాప్ సిద్ధం చేస్తోంది. సభలు, సమావేశాల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్ను వినియోగించనున్నారు సీఎం జగన్. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రత్యేకించి ప్రజలతో మమేకం అయ్యేందుకు ప్రత్యేకంగా బహిరంగ సభలు సమావేశాల్లో సీఎం జగన్ పాల్గొనబోతున్నారు.



ఇప్పటికే వైసిపి తరపున అభ్యర్థుల ప్రకటన పూర్తయిన నేపథ్యంలో వారి తరఫున ప్రచారం చేయనున్నారు. ఇప్పటివరకు ప్రాంతాలవారీగా సభలు నిర్వహించిన వైసీపీ.. ఇప్పుడు నేరుగా నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల తరఫున ప్రచారాన్ని నిర్వహించబోతోంది. తద్వారా పార్టీని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళటం ఓటర్లను ఆకర్షించడం లక్ష్యంగా వైఎస్ జగన్ రంగంలోకి దిగుతున్నారు. అందుకు తగ్గట్టుగానే యాక్షన్ ప్లాన్స్ సిద్ధం చేస్తుంది వైసిపి. ఎన్నికలకు ముందు నుంచే అభ్యర్థులు ఎంపిక, మార్పులు చేర్పులు, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వరుసగా కసరత్తు చేస్తున్న సీఎం జగన్ ప్రస్తుతం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నాటి నుంచి ప్రజల్లోనే ఉండేలా పర్యటనలు చేస్తున్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174